

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 6 ఫిబ్రవరి 2026 పేజీలు 11

# నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం : ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.గురువారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తార నగర్, రైల్ విహార్, హుడా ట్రేడ్ సెంటర్,నల్లగండ్ల ఫ్లై ఓవర్, సురభి కాలనీ, భాగ్యలక్ష్మి ఎనక్లేవ్, మారుతి నగర్,మాధవ హిల్స్, స్ప్రింగ్ వ్యాలీ, వుడ్ ల్యాండ్ ప్రీమియర్, శిల్ప గార్డెన్,సెంట్రల్ పార్క్ ఫేస్ 1, సెంట్రల్ పార్క్ ఫేస్ 2, పెరల్ విలేజ్, క్యామ్లెట్ లే ఔట్, క్రాంతి వనం కాలనీలలో రూ.17 కోట్ల 33 లక్షల 80 వేల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణం, కమ్యూనిటీ హాల్, ఓపెన్ జిమ్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, బ్యాడ్మింటన్, షటిల్ కోర్టులు, పార్క్ అభివృద్ధి పనులకు అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు.అదేవిధంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని రూ.3 కోట్ల 91 లక్షల 80 వేల రూపాయలతో కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ బ్లాక్, రాజరాజేశ్వరి కాలనీ, శ్రీరామ్ నగర్ బ్లాక్, 8 బెటాలియన్, కొత్తగూడా, గోల్డెన్ తులిప్, కావూరి హిల్స్, మిగతా 2లో

# నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే ప్రధాన లక్ష్యం



### -ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

సనత్ నగర్,మేజర్ న్యూస్:సనత్ నగర్ నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధే ప్రధాన లక్ష్యం.ప్రజల అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించడం తన బాధ్యతగా భావిస్తానని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.గురువారం ఆయన సనత్ నగర్ డివిజన్ లో విస్తృతంగా పర్యటించారు. మొత్తం 56.40 లక్షల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.తొలుత భగత్ సింగ్ పార్కులో 4.90 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు. అక్కడ వాకర్స్ అభ్యర్థన మేరకు పార్కులో మరిన్ని మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం అశోక్ కాలనీలో మరో 16.80 లక్షల వ్యయంతో ఓపెన్ జిమ్ పనులను ప్రారంభించారు.బస్తీ ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు.ఎస్ఆర్టీ ప్రాంతంలో 20.50 లక్షల రూపాయలతో,అలాగే లింగయ్య నగర్‌లోని గౌతమ్ స్కూల్ సమీపంలో 14.20 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మిగతా 2లో

# అభివృద్ధి పనులకు శ్రీకారం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ముషీరాబాద్ డివిజన్‌లో అజార్‌గల్లీ,మోహన్‌నగర్‌లో పలు అభివృద్ధిపనులకు ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్ శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్,అధికారులు, బీఆర్ఎస్ కార్యకర్తలతో పాటు కాంగ్రెస్, బీజేపీ నేతలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమి ఆక్రమణపై తక్షణమే చర్యలు తీసుకోవాలి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ :బాచుపల్లి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 454లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి, ఓ ప్రైవేట్ కన్స్ట్రక్షన్ రోడ్డుగా చూపిస్తూ అనుమతులు పొందిన వ్యవహారంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిని సిమెంట్ రోడ్డుగా నిర్మించి దర్జాగా వినియోగించుకోవడమే కాకుండా, అక్కడ ఏర్పాటు చేసిన ప్రభుత్వ భూమి బోర్డును కూడా తొలగించారని ఆరోపించారు. ఈ విషయమై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకుండా సహకరిస్తున్నారని ఆరోపిస్తూ, గురువారం మరోసారి ఎమ్మార్వో కార్యాలయంలో డీటీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇదే విధంగా నిజాంపేట్ పరిధిలోని సర్వే నెంబర్ 233/23, 24, 25, 26లలోని 12 ఎకరాల ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షించాలని, అలాగే బాచుపల్లి పెద్ద చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలో అనుమతులు లేకుండా నిర్మించిన రెండు భవనాలపై



చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సర్వే నెంబర్ 274, గ్రీన్ ఎవెన్యూస్, నిజాంపేట్ పరిధిలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై ఎమ్మార్వోకు, నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ బాచుపల్లి మండలంలో సాధారణ ప్రజలు ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే వెంటనే కూల్చివేతలు, కేసులు నమోదు చేసే రెవెన్యూ అధికారులు, ఓ ప్రైవేట్ కన్స్ట్రక్షన్ విషయంలో మాత్రం చర్యలు తీసుకోకపోవడం అనుమానాస్పదంగా ఉందని విమర్శించారు. గత ఎమ్మార్వో సహకరించడమే కాకుండా, ప్రస్తుత ఎమ్మార్వో కూడా ఫిర్యాదులపై కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. సర్వే నెంబర్ 454లోని మొత్తం ప్రభుత్వ భూమికి వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో వచ్చే వారం ఎమ్మార్వో కార్యాలయం ముందు భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, సుహాసిని, కవితా రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, పాండు, ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12 దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

### సిఐటియు సమావేశంలో చంద్రమోహన్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఈనెల 12వ తేదీన జరుగనున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ తెలిపారు. ఆటోనగర్‌లో సిఐటియు నాయకులు ముషం నరహరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విద్యుత్ బిల్లును ఉపసంహరింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి, జిహెచ్ఎంసి కార్మికుల జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య, హయత్‌నగర్ సర్కిల్ కన్వీనర్ చింతపల్లి కృష్ణయ్య, నాయకులు ఆంజనేయులు, సుబద్ర, సుగుణ, నరసింహ, సుందర్‌రావు, రామాస్వామి తదితరులు పాల్గొన్నారు.

### కార్పోరేటర్ రాగులను మర్యాద పూర్వకంగా కలిసిన వనస్థలి యువకులు

### బికెఎస్ గ్రౌండ్‌లో వసతులు కల్పించాలని వినతి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలోని బికెఎస్ గ్రౌండ్ ప్రాంతానికి చెందిన యువకులు గురువారం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రౌండ్ పరిసరాల్లో ఉన్న వీధి దీపాల సమస్యలు, రాత్రి వేళల్లో తలెత్తుతున్న బద్రతా సమస్యలు, గ్రౌండ్‌లో మౌళిక వసతుల కొరత సమస్యలను వారు కార్పోరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన కార్పోరేటర్ త్వరలోనే గ్రౌండ్ ప్రాంతాన్ని సందర్శించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# బిజెపి మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: న్యూ అశోక్ నగర్ హనుమాన్ దేవాలయం వద్ద గత కొన్ని నెలలుగా నిరుపయోగంగా తుప్పు పట్టిన స్థంభం క్రింద పడిపోగా దాని స్థానంలో నూతన మినీ మాస్ట్ లైటింగ్ సిస్టింను ఏర్పాటు చేయవలసిందిగా జోనల్ కమీషనర్ రవికిరణ్‌కు వినతి పత్రం ద్వారా విన్నవించగా స్పందించిన జోనల్ కమీషనర్ మినీ మాస్ట్ లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేసినందున బస్తీ కమిటీ సభ్యులతో ధన్యవాదాలు తెలియజేసారని స్వరూప గౌడ్ తెలిపారు. ఈ కూడలిలో దేవాలయం ఉన్నందున గత కొన్ని నెలలుగా చీకటి అలుముకొని రహదారి ఇరువైపులా అంధకారంగా మారి పాదాచారులకు ఇబ్బందికరంగా ఉండేదని మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్ తెలిపారు. మందిరం యొక్క ప్రహారీ గోడకు ఆనుకొని ట్రాన్స్‌ఫారం కిందికి ఉన్నందున అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలుపగా డి.ఈ. బ్రహ్మానందంకు తెలుపగా త్వరలో పనులు ప్రారంభిస్తామని ఎత్తు పెంచగలమని తెలిపారని స్వరూప గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్, డివిజన్ బిజెపి అధ్యక్షులు సాయి ప్రసాద్ గౌడ్, డివిజన్ బిజెపి అధ్యక్షులు సాయి ప్రకాష్, సతీష్ నేత, అనిల్, సాయి, రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం : ఎమ్మెల్యే గాంధీ



**మొదటిపేజీ తరువాయి...** పత్రిక నగర్, గఫూర్ నగర్ కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు,ఓపెన్ జిమ్, కమ్యూనిటీ హాల్, గ్రేవ్ యార్డ్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు కార్పొరేటర్ హమీద్ పటేల్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో, జాప్యం లేకుండా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే ప్రధాన లక్ష్యం



**మొదటిపేజీ తరువాయి...** 2014 తర్వాత సనత్ నగర్ రూపురేఖలు మారిపోయాయని అన్నారు.వందలాది కోట్ల రూపాయల వ్యయంతో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించామని గుర్తు చేశారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని రోడ్ల విస్తరణ, నూతన డ్రైనేజీ వ్యవస్థలు,తాగునీటి పైపులైన్ల పునరుద్ధరణ వంటి పనులను నిరంతరం చేపడుతున్నామని వివరించారు.కాలనీలు,బస్తీలు అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలను లక్ష్మి,జిహెచ్ఎంసీ అమీర్ పేట సర్కిల్ డీసీ సుజాత,డీఈ రమేశ్,ఏఈ జమీర్,జలమండలి మేనేజర్ హిందుజా,విద్యుత్ శాఖ డీఈ సుధాకర్, ఉద్యానాధికారి సిద్ధు,టౌన్ ప్లానింగ్ ఏసీపీ రమేశ్, పారిశుద్ధ్య విభాగం డీఈ వెంకటేశ్,బిఆర్ఎస్ సనత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, నాయకులు సురేశ్ గౌడ్,ప్రవీణ్ రెడ్డి,ఖలీల్, కరుణాకర్ రెడ్డి,రాజేశ్ ముదిరాజ్,కొలన్ భూపాల్ రెడ్డి, పీయూష్ గుప్తా, బాలరాజ్,జమీర్,పురుషోత్తం, ఇబ్రహీం,సమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా సంసద్ ఖేల్ మహోత్సవం



అమీర్ పేట,మేజర్ న్యూస్: ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం క్రీడా పోటీల్లో భాగంగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సనత్ నగర్ నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి.గురువారం సికింద్రాబాద్‌లోని జింఖానా హాకీ మైదానంలో జరిగిన కీలకమైన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌కు బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు లింగంపల్లి నర్సింగ రావు ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు.క్రీడాకారులను పరిచయం చేసుకుని, టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సింగ రావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు సంసద్ ఖేల్ మహోత్సవానికి శ్రీకారం చుట్టారన్నారు.యువత క్రీడల్లో రాణించి దేశానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు.పోటీ ముగిసిన అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు లింగంపల్లి నర్సింగ్ రావు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను ప్రదానం చేశారు. క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపుతూ గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# నేడు విజయపురి కాలనీలో సునీత బోటిక్ శారీస్ ప్రారంభోత్సవం

### హాజరు కానున్న మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ ఫేస్ -2లో శుక్రవారం ఉదయం 10 గంటలకు సునీత బోటిక్ అండ్ శారీస్ షో రూమ్ ప్రారంభం కానుంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నరామ్మోహన్‌గౌడ్ హాజరు కానున్నారని నిర్వాహకురాలు చేపూరి సునీత తెలిపారు. మహిళలకు నాణ్యమైన శారీస్, డ్రెస్సులు, ఫ్యాన్సీ దుస్తులు అందుబాటు ధరల్లో అందించాలనే ఉద్దేశ్యంతో ఈ బోటిక్‌ను ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాలనీల వాసులు పాల్గొనాలని ఆమె కోరారు.

### నేడు త్యాగరాయ గాన సభలో పాండవోద్యోగము పౌరాణిక పద్య నాటక ప్రదర్శన

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవిశ్రాంత విద్యా శాఖాధికారి ఏటుకూరి కృష్ణ బ్రహ్మానందం 96వ పుట్టిన రోజు సందర్భంగా శ్రీ త్యాగరాయ గాన సభ వారి సౌజన్యంతో శ్రీ చోడేశ్వర నాట్య కళా మండలి వారి సమర్పణలో ఈనెల 6వ తేదీ శుక్రవారం సాయంత్రం త్యాగరాయ గాన సభలో పాండవోద్యోగము పౌరాణిక పద్య నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. త్యాగరాయ గాన సభ లోని గుండవరపు హనుమంతరావు కళా వేదికపై జరుగనున్న ఈ పద్య నాటక ప్రదర్శనలో శ్రీ కృష్ణుడుగా మల్లాది వెంకటరమణ, దుర్యోధనుడుగా ఎన్.రామారావు, అర్జునుడుగా వి.పి.కె బసవయ్యలు నటించనుండగా సంగీతం పులిగడ్డ మంగపతి రావు, మేకప్ బాపనపల్లి వెంకటస్వామి నిర్వహించనున్నారు. మల్లాది శ్రీ సాయి హరీష్ సహకారంతో జరుగనున్న ఈ సభ కార్యక్రమంలో శ్రీత్యాగరాయ గాన సభ అధ్యక్షులు జానర్దనమూర్తి, విశ్రాంత ప్రిన్సిపాల్ పూర్ణ చంద్రరావు, సాహితీ కిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, జి.వి.ఆర్ ఆరాధన ప్రధాన కార్యదర్శి వి.వి రాఘవరెడ్డి, టి.జి ట్రాన్స్‌కో విశ్రాంత డైరెక్టర్ జి. నర్సింగరావు, ఆరాధన వ్యవస్థాపకులు లోకం కృష్ణయ్య, పురాకృతి రంగస్థల రళావేదిక ఉపాధ్యక్షులు పుట్రేవు నీలకంఠేశ్వరరావు, అలకాపురి సత్య సాయిబాబా ట్రస్ట్ ప్రతినిధి కూచిమంచి సూర్యనారాయణమూర్తి, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఏటూకూరి చంద్రకిషోర్, ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత అధికారి పి. లక్ష్మీనారాయణలు పాల్గొంటారని వారు తెలిపారు. వై.కె బ్రహ్మానందం శ్రీ కాకుళం నుండి చిత్తూరు వరకు లెక్షరర్‌గా, ప్రిన్సిపాల్‌గా, ప్రొఫెసర్‌గా, జిల్లా విధ్యా శాఖాధికారిగా వివిధ హోదాలలో పనిచేశారని, విదేశాలలో సైతం తన సేవలను నిర్వహించి ఎంతో మంది విధ్యార్థులను ఉన్నతులుగా తీర్చి దిద్దారని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం జరుగనున్న ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులు, ఏటూకూరి అభిమానులు హాజరు కావాలని వారు కోరారు.

# తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్

**-రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలి**

**-తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దిశా నిర్దేశం చేసిన వ్యక్తి జయ శంకర్ సార్**

**-పదవులు కాదు ఆశయం గొప్పదని నిరూపించిన మహోన్నత వ్యక్తి**

**-తెలంగాణ రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు నెల్లోజు సెల్వా చారి**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జయశంకర్ సార్ ని జాతిపితగా ప్రకటిస్తూ జీవో విడుదల చేయాలని రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు నెల్లోజు సెల్వా చారి డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ జాతిపిత అని కొని ఆడినట్లు గుర్తు చేశారు. తెలంగాణ సమాజం కోసం తన తుది శ్వాస వరకు పోరాడిన మహానుభావుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. తెలంగాణ జాతిపిత గా పిలుచుకునే అర్హత జయశంకర్ సార్కే ఉందన్నారు. ముల్కీ నాన్. ముల్కీ గో బ్యాక్ ఆంధ్ర గో బ్యాక్ 610జీవో మలిదశ తొలి దశ ఉద్యమాలు ఇలా అనేక ఉద్యమాల్లో పోరాటాల్లో నాయకత్వం వహించి ప్రజలను నడిపించిన గొప్ప తెలంగాణ వాది ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్. ఇది యావత్ తెలంగాణ సమాజానికి తెలుసు. ఇటీవల కాలంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్థానంలో కెసిఆర్ ని జాతిపితగా నిలబెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, అటువంటి ప్రయత్నాన్ని తిప్పి కొట్టడానికి తెలంగాణ సమాజం సిద్ధంగా ఉందన్నారు. దోపిడీకి గురవుతున్న తెలంగాణను కాపాడుకునే విధంగా రూపకల్పన గావించి మార్గదర్శకుడై తెలంగాణ రాష్ట్ర సాధన కోసం స్పష్టమైన వైఖరితో పోరాటం చేసి తెలంగాణ ఉద్యమంలో అనేకమంది మేధావులను మమేకం చేస్తూ తన జీవితాన్ని తెలంగాణ జాతి కోసం అంకితం చేసిన వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. పదవులు కాదు ఆశయం గొప్పదని నిరూపించిన గొప్ప తెలంగాణ సంఘసంస్కర్త జయశంకర్ సార్ అని గుర్తు చేశారు. తెలంగాణ జాతిపితగా పిలుచుకునే అర్హత ఒక్క జయశంకర్ సార్ కె దక్కుతుందని, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని ఈ సందర్భంగా కోరారు. రాష్ట్ర నాయకులు విష్ణు చారి, శ్రీనివాస్ చారి కథలు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి: సీఐటీయూ



కొండాపూర్,మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి కొంగరి కృష్ణ పిలుపునిచ్చారు. గురువారం శేరిలింగంపల్లి డా.పీఎస్ సి కార్యాలయానికి ఆశా వర్కర్లతో కలిసి వెళ్లి సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21న జారీ చేసిన నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, పనికి గ్యారెంటీ కల్పిస్తూ చట్టాన్ని కొనసాగించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసమే సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చారు.

ఆశా వర్కర్ల ప్రధాన డిమాండ్లు .....1 .ఆశా వర్కర్లను సేవకులుగా కాకుండా రెగ్యులర్ వర్కర్లుగా గుర్తించి, ఐఎల్ఓ (45, 46) సిఫార్సులను అమలు చేయాలి. స్కీమ్ కార్మికుల కోసం పే కమిషన్ ఏర్పాటు చేయాలి. 2. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలి. అలాగే రూ. 10,000 పెన్షన్ మంజూరు చేయాలి. 3 .ఆశా వర్కర్ల అందరినీ పర్మనెంట్ చేసి, వారి కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయాలు కల్పించాలి. 4.రోజుకు 8 గంటల పని విధానాన్ని అమలు చేసి, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తో పాటు పెన్షన్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలి. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు నీరజ, వనజ, సువర్ణ, ఊర్మిళ, జయలక్ష్మి, కృష్ణకుమారి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్‌ను 'ఆదర్శ డివిజన్'గా తీర్చిదిద్దడమే లక్ష్యం: కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి





చందానగర్,మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధే అజెండాగా చందానగర్ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తెలిపారు. గురువారం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆమె జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేంకటాద్రీ నగర్‌లో నిర్మాణంలో ఉన్న థీమ్ పార్క్ పనులను పరిశీలించి పార్కును సుందరంగా అభివృద్ధి చేయాలని సూచించారు. హుడా కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు పనుల నాణ్యత పై ఎలాంటి రాజీ లేదని స్పష్టం చేస్తూ, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. డ్రైనేజీ, రోడ్డు, తాగునీరు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :దేశంలో ఉన్న దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాను ఈ పార్లమెంటు సమావేశాల్లోనే కల్పించాలని దళిత క్రైస్తవ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం హైదర్గూడా, ఎన్ఎస్ఎస్ భవనంలో జాతీయ దళిత క్రిస్టియన్ రైట్స్, ఇండియన్ క్రిస్టియన్ ఫోర్స్ నేతలు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. గడిచిన రెండు సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా 7వేల మంది పైగా క్రైస్తవులపై దాడుల జరిగినట్లుగా తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 80 ఏండ్లు గడిచిన దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించడంలో పాలకులు వైఫల్యం చెందారని తెలిపారు. 1956లో సిక్కు మతం తీసుకున్న దళితులకు, 1990లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బౌద్ధమతం తీసుకున్న దళితులకు1996లో దళిత క్రైస్తవ ఎస్సీలుగా గుర్తిస్తామని అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు పార్లమెంట్లో బిల్లు పెట్టి సాంకేతిక లోపాలు ఉన్నాయని చేతులు దులుపుకున్నారని చెప్పారు. తక్షణమే తెలంగాణ అసెంబ్లీలో, పార్లమెంట్లో దీనిపై చర్చ జరిపి కేబినెట్ తీర్మానం తో దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా క్రిస్టియన్ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, క్రిస్టియన్ బర్యల్ గ్రౌండ్లకు స్థలాలు కేటాయించాలని కోరారు. దళిత క్రైస్తవులకు ఐదు చైర్మన్, నాలుగు ఎమ్మెల్సీలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. క్రైస్తవుల దాడులు పై ప్రత్యేక క్రిస్టియన్ ప్రొటెక్షన్ బిల్ తీసుకొచ్చి క్రైస్తవులకు రక్షణ కల్పించాలి అన్నారు. దళిత క్రైస్తవులకు మత స్వేచ్ఛ , హక్కుల రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జాతీయ దళిత క్రిస్టియన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు పేరుకే వరప్రసాదరావు ఇండియన్ క్రిస్టియన్ ఫోర్స్ అధ్యక్షుడు ప్రసంగి క్రిస్టియన్ రైట్స్ స్టేట్ సెక్రటరీ శామ్యూల్ అబ్రహం ఇండియన్ క్రిస్టియన్ ఫోర్స్ ఉపాధ్యక్షుడు వినయ్ కుమార్ దళిత క్రిస్టియన్ రైట్స్ కన్వీనర్ సైదా పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

### కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నెలకున్న సమస్యల పరిష్కా రానికి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కోరారు. గురువారం ఆమె, జీహెచ్‌ఎంసీ మౌలాలి సర్కిల్ ఉపకమిషనర్ గోపాల్ రావును కలిసి ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వినాయక్ నగర్ డివిజన్ పరిధి లోని కాకతీయ నగర్ పార్క్ అభివృద్ధి, పారిశుధ్యం, టౌన్ ప్లానింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. తగినంత సిబ్బంది లేక పని నిర్వహణలో లోపం కనిపిస్తుందని, అవ సరమైన సిబ్బందిని నియమించాలని కార్పొరేటర్ రాజ్య లక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఓం ప్రకాష్, సాయిసురేష్, కాకతీయనగర్ కాలనీ అధ్యక్షుడు బాలస్వామి, సభ్యులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న జేఎన్‌టీయూహెచ్ 14వ స్నాతకోత్సవం

## 82,547 మందికి డిగ్రీలు 71 బంగారు పతకాలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గత విద్యా సంవత్సరంలో జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ సాధించిన విద్యా, పరిపాలనా, పరిశోధన రంగాల పురోగతిని వీసీ బి. కిషన్ కుమార్ రెడ్డి వివరించారు.

జేఎన్‌టీయూహెచ్ 14వ స్నాతకోత్సవాన్ని ఫిబ్రవరి 7, 2026న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 82,547 మంది విద్యార్థులకు యూజీ, పీజీ, పీహెచ్‌డీ డిగ్రీలను ప్రదానం చేయనున్నారు. వీటిలో 87 డాక్టరల్ డిగ్రీలు ఉండగా, ఈ ఏడాది ప్రతిభావంతులైన విద్యార్థులకు 71 బంగారు పతకాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. స్నాతకోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన వీసీ, పరిపాలన బలోపేతానికి గాను విశ్వవిద్యాలయంలో పలు నిర్మాణాత్మక సంస్కరణలు అమలు చేసినట్లు తెలిపారు.

విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం అన్ని యూజీ, పీజీ విభాగాల్లో పరిశ్రమ నిపుణులతో కొత్త అధ్యయన బోర్డులు, ఆర్25 నిబంధనల అమలు, నైపుణ్యాభివృద్ధి కోర్సుల ప్రవేశం జరిగిందన్నారు. అలాగే అన్ని రాజ్యాంగ కళాశాలలకు ఉమ్మడి పాఠ్యాంశాల అమలు ద్వారా విద్యా సమానత్వాన్ని సాధించినట్లు పేర్కొన్నారు.

పరిశోధన రంగంలో గత విద్యా సంవత్సరంలో అధ్యాపకులు రూ.11 కోట్లకు పైగా పరిశోధన గ్రాంట్లు సాధించారని, రెస్పాండ్ బాస్కెట్2047 ద్వారా జాతీయ ప్రాధాన్యత రంగాలకు పరిశోధనలను అనుసంధానం చేసినట్లు తెలిపారు. అంతర్జాతీయంగా స్వీడన్, జర్మనీ, జపాన్ దేశాల విద్యా సంస్థలతో సహకారాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

# సుభాష్ చంద్రబోస్ నగర్‌ను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సుభాష్ చంద్రబోస్ నగర్‌ను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ అన్నారు. గురువారం రోడామేస్త్రీ నగర్, వార్డు నెం. 279 పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్‌లో నూతనంగా ఏర్పాటైన సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ ని వారి నివాస కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఇలాంటి సంక్షేమ సంఘాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజల ఐక్యత, పరస్పర సహకారం ఉన్నప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. సుభాష్ చంద్రబోస్ నగర్‌ను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దేందుకు తన పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాలనీలో పారిశుధ్యం, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మైలారం రాజశేఖర్ (శేఖర్), అంజయ, ఇస్మాయిల్, సంజీవ్, సత్నారాయణ, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ రాజు, వెంకటేష్, రాజు, వినయ్, నవీన్ సాగర్, క్రాంతి, నరేష్ చారి, నరేష్, ఫిరోజ్, మహబూబ్, ఆఫ్రోజ్, కైలాష్, వెంకట్, అరుణ్, అక్కిల్, పవన్, చంద్రమౌళి, విశాల్, చంద్రశేఖర్, నాగరాజ్, ఏజెస్, జహీర్, సల్మాన్, అర్బాజ్, మోలీ తదితర కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత

## కృష్ణ గోపాల సేవా సమితి అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసమాజ హితం కోరుతు నిర్వహించే సేవా కార్యక్రమాల ద్వారా మానసిక సంతృప్తి, ప్రశాంతత చేకూరుతుందని కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు కపిల్‌కుమార్ అగర్వాల్ తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా తమ వంతు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. కృష్ణ గోపాల్ సేవా కార్యక్రమాలలో భాగంగా గురువారం పాఠశాల విద్యార్థులకు అన్న ప్రసాద సేవా అనాథ్ కార్యక్రమం నిర్వహించారరు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్, కార్యదర్శి సచిన్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్‌గుప్తా, సభ్యులు సిద్దార్థ్ పాల్చం, సతీష్, సునీల్ దారాడే, సురేష్ ధవాలే, సంజయ్ ధన్నావత్ పాల్గొన్నారు.

## పంచాయితీ రాజ్ టీచర్స్ కాలనీ ఫేస్ -2 లో 21 లక్షల రూపాయలతో ఓపెన్ జిమ్ పరికరాల ఏర్పాటుకు శంకుస్థాపన



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పంచాయితీ రాజ్ టీచర్స్ కాలనీ ఫేస్ -2 కాలనీలో 21 లక్షల రూపాయలతో అభివృద్ధి చేయనున్న ఓపెన్‌జిమ్, పిల్లల ఆట పరికరాలను బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి గురువారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ఓపెన్ జిమ్, పిల్లల ఆట పరికరాల కొరకు 21 లక్షల రూపాయలు మంజూరు చేయించామన్నారు. అట్టి పరికరాలను త్వరలోనే ఏర్పాటు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ కాలనీ ఫేస్ - 2 అధ్యక్షులు శివ ముదిరాజ్, చైతన్యనగర్ కాలనీ అధ్యక్షులు సంజీవరెడ్డి, మాజీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, జలందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామక్రిష్టారెడ్డి, కోశాధికారి మహిపాల్‌రెడ్డి, సంజీవయాదవ్, రామారావు, రామ్‌రెడ్డి, వీరబద్రరావు, జగదీష్‌రెడ్డి, సాయిరెడ్డి, చైతన్యనగర్ కాలనీ సెక్రటరీ యాదయ్య, కోశాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రామ్‌రెడ్డి, వినోద్, శివ, జనార్దన్‌రెడ్డి, బిజెపి నాయకులు విష్ణువర్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మి గణపతి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం వేడుకలు







జీడిమెట్ల మేజర్ న్యూస్ : సూరారం పరిధిలోని వైష్ణవి నగర్‌లో నిర్వహించిన శ్రీ లక్ష్మి గణపతి దేవాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని బలపరుస్తాయని అన్నారు.

నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, శాంతి సమృద్ధితో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యాది రెడ్డి, వేమన రెడ్డి, మోహన్ శర్మ, వెంకట నరసయ్య, అప్ప రావు, నరేందర్ రెడ్డి, నాగభూషణం, శ్రీనివాస్ రెడ్డి, రామాంజనేయులు, శ్రీనివాస్, రథం కుమార్, మాధవ రెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, స్థానిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్, కోలా శ్రీకాంత్, ఫిరోజ్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న హరికథ మహోత్సవాలు





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 5 : తెలంగాణ రాష్ట్ర పూర్వ సలహాదారుడు, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ కెవి రమణ చారి జన్మదినోత్సవం సందర్భంగా కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హారికథా సప్తహంలో భాగంగా నూకల యజ్ఞనారాయణ శర్మ (అమలాపురం) భాగవతార్ నిర్వహణ పార్వతీ కళ్యాణం హారికథా ఆకట్టుకుంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిబిఐ న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతి శర్మ పాల్గొని ప్రసంగించారు. పౌరాణిక హరికథను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారం రోజులపాటు హరికథ సప్తహం నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ కె వి రమణ కిన్నెర రఘురాం పాల్గొన్నారు.

# ఎస్ఎన్ డీపీ పనులకు అనుమతులు మంజూరు చేయండి : కార్పొరేటర్ కొత్తపల్లి మీనా




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నేరేడ్ మెట్ డివిజన్ యాప్రాల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న రెండు ఎస్ఎన్ డీపీ పనులకు త్వరిత గతిన అనుమతులు మంజూరు చేయాలని కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి కోరారు. గురువారం ఆమె, మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ఐఏఎస్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ యాప్రాల్ లోని ప్రకృతి విహార్ నుండి స్వర్ణాంధ్ర వరకు, స్వర్ణాంధ్ర నుండి గోల్ఫ్ లింక్స్ వరకు పెండింగ్‌లో రెండు ఎస్ఎన్ డీపీ పనులు పెండింగ్ లో ఉన్నాయ ని వీటికి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలన్నారు. అలాగే నేరేడ్ మెట్ వాయుపురి కాలనీలో రోడ్లు చాలా దెబ్బతిన్నాయని, ఇక్కడ కొత్తగా బీటీ రోడ్లు వేయాలని కోరారు. అలాగే, డివిజన్‌కు సంబంధించి ఇప్పటికే తాను సమర్పించిన కొత్త ప్రతిపాదనలలో ముఖ్యమైన 4,5 కాలనీ లలో రోడ్లకు బడ్జెట్ మంజూరు చేయాలని ఆమె కోరారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ రాసిన లేఖలో ప్రతిపాదించిన వివిధ అభివృద్ధి పనులకు మంజూరు లభిం చడంతో సంతోషం వ్యక్తం చేస్తూ ఆమె,

జోనల్ కమిషనర్ కు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు కొతపల్లి ఉపేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఆదిత్య, శ్యామ్, ఆకారం సాయి, ఉత్తమ్, వాయుపురి కాలనీ అధ్యక్షుడు రమేష్, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# రౌండ్ టేబుల్ సమావేశం




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు జాతీయ యాదవ హక్కుల పోరాటసమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్లకిరణ్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రవియాదవ్, ముషీరాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు మర్క రమేశ్ యాదవ్.జాతీయ జన గణనలో కులగణన సమగ్ర చర్చ రౌండ్ టేబుల్ సమావేశానికి తెలంగాణ జాగృతి కవిత ఆహ్వానం మేరకు యాదవ సంఘ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను తెలిపారు.

# సూర్యోదయ కాలనీ, వీరన్నగుట్ట సమస్యలపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిసిన కాలనీ వాసులు



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సూర్యోదయ కాలనీ, వీరన్నగుట్ట వాసులు స్థానిక ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను తెలిపారు. ఈ సందర్భంగా సూర్యోదయ కాలనీవాసులు మాట్లాడుతూ, ఇప్పటికే కాలనీలో దాదాపు అన్ని అభివృద్ధి పనులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మిగిలి ఉన్న కొన్ని సబ్‌రోడ్లలో సీ.సీ. రోడ్లను కూడా మంజూరు చేయాలని కోరారు. అలాగే వీరన్నగుట్ట వాసులు గతంలో డ్రైనేజీ రోడ్ల పనులు మంజూరు అయినట్లు గుర్తు చేస్తూ, అవి వెంటనే ప్రారంభం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, సూర్యోదయ కాలనీలో నూతన సీ.సీ. రోడ్ల మంజూరుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వీరన్నగుట్టలో పనులు ఇప్పటికే ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ, కొందరు రాజకీయ స్వార్థంతో అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. అయితే ఎన్ని అడ్డంకులు వచ్చినా అతి త్వరలోనే పనులు తప్పకుండా ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, కాలనీవాసులు నర్సిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రఘు యాదవ్, నర్సింహారావు, ఉదయ్ రెడ్డి, నర్సింహా యాదవ్, కె.కె.ఎల్. గౌడ్, చిన్న యాదవ్, దనమ్మ తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ పనులన్నీ శరవేగంగా పూర్తి చేస్తా : కార్పొరేటర్ ప్రేమ్ కుమార్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సాధ్యమైనంత వరకూ అన్ని కాలనీలలో పెండింగ్ లో ఉన్న పనులన్నీ శరవేగంగా పూర్తి చేస్తానని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని తిరుమల్ నగర్ లో సుమారు 35 లక్షలతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. కమ్యూనిటీహాలు మొదటి అంతస్తు నిర్మాణం కూడా పూర్తి చేయాలని ఈ సందర్భంగా కాలనీ వాసులు, కార్పొరేటర్ ను కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ లో మాట్లాడారు. దీనికి సంబంధించిన ప్రపోజల్ వెంటనే సిద్ధం చేసి తనకు పంపాలని కోరారు. తాము అడిగిన వెంటనే అభివృద్ధి పనులు చేపడుతున్న కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు నర్సింగ్ రావు, ఉమా రెడ్డి, అంజయ్య, ముత్యాలు, బాబురావు, పందరి, మనోహర్, ముక్తార్, పద్మ, షేక్ ఆరిఫ్, మాధవన్, కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, కిషోర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హస్తినాపురం డివిజన్‌లో అభివృద్ధి పనులకు ఎంపీ నిధులు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : హస్తినాపురం డివిజన్ లో పట్టణ ప్రాథమిక వైద్య కేంద్రం, జడ్పీ రోడ్డులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హామీ ఇచ్చినట్లు హస్తినాపురం డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ తెలిపారు. హస్తినాపురం డివిజన్‌లో ప్రభుత్వ వైద్యశాల ఏర్పాటు చేయడానికి, జెడ్పి రోడ్డులో ప్రభుత్వ పాఠశాల స్థాపనకు అవసరమైన భూమిని కేటాయించాలని కలెక్టర్ తో మాట్లాడాలని కోరిన వెంటనే, తక్షణమే స్పందించి స్థానిక ఎంపీ ఈటెల రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి లేఖ రాయడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వం భూమిని కేటాయిస్తే, ఎంపీ నిధుల ద్వారా ప్రభుత్వ వైద్యశాల మరియు ప్రభుత్వ పాఠశాల భవనాలను నిర్మిస్తామని కలెక్టర్ కు ఎంపీ తెలియజేశారు. ప్రభుత్వ వైద్యశాల ఏర్పాటు చేయడానికి మరియు జెడ్పీ రోడ్డులో మరో ప్రభుత్వ హై స్కూల్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన ఎంపీ కి హస్తినాపురం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గజ్జల రాజు గౌడ్, డివిజన్ సెక్రెటరీ గౌని వెంకటేష్ గౌడ్, జిల్లా ఎస్టీ మోర్చా నాయకులు మునీల్ నాయక్, డివిజన్ ఉపాధ్యక్షులు శేఖర్ గౌడ్, కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి లక్ష్మి కాంత్ రెడ్డి, పాల్గొనడం జరిగింది.

# మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుల సమావేశం

### కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులకు వార్డు బాధ్యతల కేటాయింపు



కూకట్‌పల్లి మేజర్ న్యూస్ : మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు వజ్రేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా లైబ్రరీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల మార్గదర్శకత్వం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులకు వార్డు వారీగా ఎన్నికల బాధ్యతలను కేటాయించారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసే దిశగా సమన్వయంతో పనిచేయాలని నేతలు సూచించారు.


ఈ సమావేశంలో కూకట్‌పల్లి ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి , ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్ , బాలానగర్ అధ్యక్షులు మధు గౌడ్ , భారత్ నగర్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల వ్యూహాలు, వార్డు స్థాయి ప్రచార కార్యాచరణపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం.

# చిన్నారులకు వినికిడి పరికరాల పంపిణీ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ముత్తూట్ గ్రూప్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని 50 మంది విద్యార్థులకు ముత్తూట్ సౌండ్స్కేప్ ప్రాజెక్టు ద్వారా వినికిడి పరికరాలను అందజేశారు. గురువారం నగరంలోని ఆశ్రయ్ ఆకృతి పాఠశాలలో ముత్తూట్ ఫైనాన్స్ కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలలో భాగంగా దీనిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముత్తూట్ ఫైనాన్స్ రెండు తెలుగు రాష్ట్రాల జోనల్ మేనేజర్ బి సంపత్ పాల్గొని పరికరాలు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. తమ సంస్థ బిజినెస్తోపాటు ప్రతి సంవత్సరం అనేక సేవా కార్యక్రమాలను చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగానే వినికిడి లోపించిన విద్యార్థులకు పరికరాలను అందజేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా అందరికీ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ముత్తూట్ ఫైనాన్స్ కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ మేనేజర్ యమగాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. సంస్థ ద్వారా విద్యా వైద్యం పర్యావరణ పరిరక్షణ కోసం కూడా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల, వచ్చే మార్చి నెలలో తండ్రి చనిపోయిన అమ్మాయిల కళ్యాణం కోసం ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. దీనికోసం ఈనెల 10 లోపు 92880 03602 నెంబర్ను సంప్రదించి వివరాలను నమోదు చేసుకోవాల్సిందిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ రీజినల్ మేనేజర్లు పి అనూఫ్, పి బిందు, మార్కెటింగ్ మేనేజర్ ఏ అవినాష్, లోకేష్ రెడ్డి, స్కూల్ డైరెక్టర్ బాబు, సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శివబాబా జన్మదిన వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: రాబోయే శివరాత్రిని పురస్కరించుకుని ఆర్ కె నగర్, సఫిల్‌గూడ బ్రహ్మకుమారీస్ శాఖలో గురు వారం నిర్వహించిన 90 వ శివ బాబా జన్మ దిన వేడుకకు వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజలక్ష్మి ముఖ్య అతిథి గా హాజరైనారు. ఈ సందర్భంగా వారి కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడు తూ, శాంతి కరువైన మానవులకు ప్రశాంత మైన జీవనం ఎలా కొనసాగించాలో సంబం ధిత పద్ధతులను వివరిస్తూ, ప్రపంచ శాంతి కోసం శ్రమిస్తున్న బ్రహ్మ కుమారీస్ సంస్థ ఒక అద్భుతమైనదన్నారు. బ్రహ్మకుమారీలు శాంతిని కాపాడటంలోనూ, స్వీయ క్రమశిక్షణ తో పలువురికి సహాయపడే చాలా మంచి సంస్థ అని, ఈ కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టమని ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజ్యలక్ష్మి సంతోషం వ్యక్తం చేశారు. సఫిల్ గూడ శాఖకు చెందిన సిస్టర్ రాజి మాట్లాడు తూ, మానవా ళి శ్రేయస్సు కోసం సేవతో పాటు బ్రహ్మకుమారీలు ఆధ్యాత్మికతను ఎలా అనుసరించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో బికే రామచంద్రరావు, బాల స్వామి, కృష్ణ, రాజయోగ సాధకులు బ్రహ్మ కుమారీస్ భావజాల అనుచరులు పలువురు పాల్గొన్నారు.

# పరామర్శ!!



ముషీరాబాద్ మేజెట్ న్యూస్: గాంధీనగర్ డివిజన్ మలయాళం చర్చ్ సమీపంలోని నివాసంలో ఉన్న గర్ల్స్ హాస్టల్ లో అకస్మాత్తుగా జరిగిన అగ్నిప్రమాదం సంఘటన సమాచారం తెలిసిన వెంటనే గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించి,అగ్నిమాపక సిబ్బందితో ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. డివిజన్ లో తరచూ అగ్నిప్రమాద సంభవిస్తుండడం బాధాకరమని అన్నారు.అదృష్టవశాత్తు ప్రాణ హాని కలగలేదని,నివాసాలను వ్యాపారాలకు అనుగుణంగా మార్చుకొని హాస్టల్ లను ఏర్పాటు చేయడం.వాటికి కనీస భద్రతా జాగ్రత్తలు పాటించకుండా హాస్టళ్లు నిర్వహిస్తున్న వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకొనేలా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ అన్నారు.సంఘటనను పరిశీలించినవారిలో కార్పొరేటర్ గారితో పాటు బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, గారు, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డి సి పి నర్సయ్య గారు,ఎసిపి రమేష్ గారు, ఇన్స్పెక్టర్లు బిజెపి నాయకులు వున్నారు.

# సురేషా... ఏమిటి ఇది..!

## ఇంద్రనగర్‌లో అక్రమ వాణిజ్య సముదాయం నిర్మాణం

▶▶ అనుమతి లేకుండానే భారీ హోటల్ నిర్మాణం ▶▶ చూసీ చూడనట్లు అధికారులు ▶▶ నోటీసులు ఇచ్చి నటన తెరవెనుక అక్రమాలకు పూర్తి అండ ▶▶ ముడుపుల మాయలో టౌన్ ప్లానింగ్ విభాగం అక్రమాలకు గ్రీన్ సిగ్నల్ ▶▶ ఫిర్యాదులు వెల్లువెత్తినా చర్యలు శూన్యం ప్రజల్లో తీవ్ర ఆగ్రహం ▶▶ ఉన్నతాధికారుల కళ్లకు గంతలు కట్టే ప్రయత్నం ▶▶ సర్కిల్ 36లో అవినీతి రాజ్యం ▶▶ అక్రమ నిర్మాణదారులకు అధికారుల ఆశీస్సులు ▶▶ నిబంధనలు కాగితాలకే పరిమితం ▶▶ నోటీసులు కేవలం చూపు కోసం సెటిల్మెంట్లతో వ్యవహారం ముగింపు ▶▶ వీఐపీ జోన్‌లోనే అవినీతి దందా ▶▶ ప్రశ్నార్థకంగా మారిన టౌన్ ప్లానింగ్





జూబ్లీహిల్స్ టౌన్ ప్లానింగ్ ఏసిపి సురేష్.


జూబ్లీహిల్స్ సర్కిల్ 36 టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి. సాయి కిరణ్

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన వారే వాటికి అండగా నిలిస్తే నగర పరిస్థితి ఎలా ఉంటుందో సర్కిల్ 36 పరిధిలో స్పష్టంగా కనిపిస్తోంది. అనుమతులు లేకుండా భారీ వాణిజ్య సముదాయాలు, హోటళ్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు కళ్లుమూసుకుని చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 2లోని ఇంద్రనగర్ ప్రధాన రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నా అధికారుల నుంచి ఎలాంటి అడ్డుకట్ట కనిపించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఇంద్రనగర్ ప్రధాన రహదారిపై ఓ నిర్మాణదారుడు ఎలాంటి అనుమతి లేకుండా భారీ హోటల్ నిర్మాణాన్ని చేపట్టడం స్థానికులను విస్మయానికి గురిచేసింది. ఈ నిర్మాణంపై పలుమార్లు ఫిర్యాదులు అందినా అధికారులు కేవలం నోటీసులు ఇచ్చినట్టే చేసి ఆ తర్వాత నిశ్శబ్దంగా వ్యవహరించడం అనేక సందేహాలకు కారణమైంది. నోటీసులు ఇచ్చి కఠిన చర్యలు తీసుకోవాల్సిన చోట, తెరవెనుక సెటిల్మెంట్లు జరిగాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సర్కిల్ 36 టౌన్ ప్లానింగ్ విభాగంలోని ఏసీపీ సురేష్, సెక్షన్ అధికారి సాయికిరణ్‌ల సహకారంతోనే ఈ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. నిర్మాణదారుల నుంచి భారీగా ముడుపులు స్వీకరించి, కేవలం చూపు కోసం నోటీసులు ఇచ్చి తర్వాత పూర్తి సహకారం అందిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల ఈ ద్వంద్వ వైఖరి వల్ల అక్రమ నిర్మాణదారులు మరింత రెచ్చిపోతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మీడియాలో వరుసగా కథనాలు వెలువడుతున్నా సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారులు వివరణ కోరితే తమపై కావాలనే తప్పుడు ప్రచారం జరుగుతోందని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని సమాచారం. అయితే ప్రతి కథనాన్ని సాక్షాలతోనే ప్రచురిస్తున్నామని మీడియా వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. వీఐపీ జోన్‌గా పేరొందిన ప్రాంతంలోనే టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి వ్యవహారాలు బయటపడటం నగర పరిపాలనపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. అక్రమ నిర్మాణాలకు అండగా నిలిచిన అధికారులపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకుంటారా లేక మళ్లీ ఇదే నాటకం కొనసాగుతుందా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సర్కిల్ 36లో జరుగుతున్న ఈ అక్రమాలపై స్పష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వడ్డెరులంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటెయ్యాలి

### అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ మంజాల



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఓటర్లంతా ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ మంజాల పిలుపునిచ్చారు. వడ్డెర సామాజికవర్గానికి సంక్షేమ పథకాల అమలు, వడ్డెర ఫెడరేషన్ సంఘాలకు, కాంట్రాక్టర్లకు ప్రభుత్వ పరంగా లబ్ధి చేకూరే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేస్తున్న ముమ్మర ప్రయత్నాలను దృష్టిలో ఉంచుకొని ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ వెంటే ఉండాలని విజ్ఞప్తి చేశారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో గురువారం జరిగిన విలేఖరుల సమావేశంలో సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు రాపెన్ గిరిబాబు తో కలసి ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో వడ్డెరులకు తీవ్ర అన్యాయం జరిగిందని, వడ్డెరులకు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా వారి మనోభావాలు దెబ్బ తీసారని ఆవేదన వ్యక్తం చేసారు. అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్, జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ వడ్డెరుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, మొత్తం సమస్యలన్నీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతోపాటు స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న గారి జయంతిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా జరిపించిందని తెలిపారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయాలలో సామజిక న్యాయం కోసం బీసీ గ్రూప్ లో ఉన్న వడ్డెరులను ఎస్టీ గ్రూప్ లో చేర్చాల్లన్న దృఢ నిశ్చయంతో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికలలో సంఘటితమై కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అలాగే హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, నల్గొండ తదితర మున్సిపల్ కార్పొరేషన్ లకు జరగబోయే ఎన్నికల్లో రాజకీయంగా వెనుకబడి ఉన్న వడ్డెరులకు కాంగ్రెస్ పార్టీ న్యాయబద్ధమైన వాటా ఇవ్వాలని కోరారు. సంఘాన్ని రాష్ట్ర స్థాయిలో పటిష్టం చేసేందుకు త్వరలో అన్ని జిల్లాలు పర్యటించి, వడ్డెరులను జాగృతి పరిచే సమావేశాలు నిర్వహిస్తామని రమేష్ మంజాల వెల్లడించారు.

### ఏషియన్ పెయింట్స్ వేర్ ది హార్ట్ ఇజ్ సీజన్ 9తో ప్రేక్షకుల ముందుకు




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారతదేశంలో ప్రముఖ పెయింట్స్, డెకార్ సంస్థ ఏషియన్ పెయింట్స్ ఎంతో ఆదరణ పొందిన హోమ్ డెకార్, కథనాల 'ఏషియన్ పెయింట్స్ వేర్ ది హార్ట్ ఇజ్' 9వ సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సీజన్‌లో ప్రముఖ వ్యక్తులైన సోనాక్షి సిన్హా – జాహీర్ ఇక్బాల్, గౌతమ్ గంభీర్, కీర్తి సురేష్ – ఆంటోనీ తట్టిల్, అర్చనా పురాణ్ సింగ్ – పర్మీత్ సేథి, అమన్ – ప్రియ గుప్తా ఇళ్లను ప్రేక్షకులకు పరిచయం చేస్తుంది. ప్రతి ఇల్లు శైలి, భౌగోళిక నేపథ్యం, వ్యక్తిత్వం పరంగా భిన్నమైనా వాటన్నింటినీ ఏకం చేసే అంశాలు ఆత్మీయత, నిజాయితీ, భావోద్వేగ మాత్రమే. అర్చనా, పర్మీత్ కుటుంబం మధుర జ్ఞాపకాలతో ముడిపడి ఉన్న మాధ్‌లోని ఆంగ్లో – స్పానిష్ శైలిలోని తమ ఇంట్లోకి ఆహ్వానిస్తారు. కీర్తి సురేష్ – ఆంటోనీ తట్టిల్ కోచి అపార్ట్‌మెంట్ ఆమెకు రంగులు, భావోద్వేగాలపై ఉన్న సహజమైన అనుబంధాన్ని ప్రతిబింబిస్తుంది. సోనాక్షి సిన్హా – జాహీర్ ఇక్బాల్ తమ పెంథౌస్ 'సాదా' ద్వారాలు తెరిచి నిశ్శబ్దమైన జ్ఞాపకాల మూలలను పంచుకుంటారు. వినియోగదారులు తమ ఇళ్ల కోసం రంగులు, డెకార్ ఆలోచనలను సులభంగా అర్థం చేసుకునేలా 'ఏషియన్ పెయింట్స్ వేర్ ది హార్ట్ ఇజ్ లుక్‌బుక్' ను కూడా ఈ సీజన్‌లో పరిచయం చేసింది. ఈ సందర్భంగా ఏషియన్ పెయింట్స్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అమిత్ సింగిల్ మాట్లాడుతూ ఏషియన్ పెయింట్స్ వేర్ ది హార్ట్ ఇజ్' తొమ్మిదవ సీజన్‌తో దశాబ్దాలుగా నిబద్ధతతో కొనసాగిస్తున్న ఒక ప్రయాణాన్ని గర్వంగా కొనసాగిస్తున్నామన్నారు. భారతీయులు తమ ఇళ్లను కేవలం నివసించే స్థలాలుగా మాత్రమే కాకుండా, తమ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే ప్రతిరూపాలుగా చూడాలన్న దిశగా ఎప్పటి నుంచో పని చేస్తున్నామన్నారు.

# డివిజన్ పరిధిలో సమస్యేతర కాలనీలుగా తీర్చిదిద్దటమే నా లక్ష్యం- కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : లింగోజిగూడ డివిజన్ పరిధి తపోవన్ కాలనీ ఫేజ్2లో 40 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంజూరు లభించిందని లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మంజూరైన రోడ్డు పనులను మార్చి నెల నాటికి పూర్తిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాలనీ సభ్యులతో కలిసి రోడ్డు పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, కాలనీలో ఎలాంటి సమస్యలు లేకుండా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, అలాగే సరూర్‌నగర్ చెరువు సుందరీకరణలో భాగంగా తపోవన్ కాలనీ పరిసరాలు కూడా శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్లపై చెత్త వేయకుండా కాలనీని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. నూతనంగా చేపడుతున్న అభివృద్ధి పనులకు కాలనీ వాసులందరూ సహకరిస్తున్నందుకు కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్, జనరల్ సెక్రటరీ రవి కుమార్ యాదవ్, అనిల్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మహేష్ యాదవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పట్టణ, రియల్ ఎస్టేట్ వృద్ధిలో సత్తా

హైదరాబాద్: రియల్ ఎస్టేట్ రంగంలో తనదైన ముద్ర వేస్తున్న తెలంగాణ జాతీయ స్థాయిలో పట్టణ వృద్ధిని ప్రదర్శించేందుకు సిద్ధమైంది. న్యూఢిల్లీ నెల 13, 14వ తేదీలలో జరగనున్న 'యశోభూమి'లో జాతీయ పట్టణ, రియల్ ఎస్టేట్ అభివృద్ధి సదస్సు 2026లో నరెడ్కో (ఎన్ఏఆర్ఈడీసీఓ) తెలంగాణ చురుకైన పాత్ర పోషించనుంది. ఈ సందర్భంగా నరెడ్కో జాతీయ చైర్మన్ డాక్టర్ నిరంజన్ హిరానందని మాట్లాడుతూ మౌలిక సదుపాయాలు, ఐటీ, లైఫ్ సైన్సెస్ రంగాల వృద్ధి, ప్రగతిశీల పట్టణ ప్రణాళికల కారణంగా రియల్ ఎస్టేట్ రంగం దూకుడుగా ఉందన్నారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఒకటిగా తెలంగాణ తన తదుపరి దశ పట్టణ అభివృద్ధిని ప్రపంచానికి చాటిచెప్పేందుకు సిద్ధమైందన్నారు. ఈ సందర్భంగా నరెడ్కో అధ్యక్షుడు ప్రవీణ్ జైన్ మాట్లాడుతూ నిర్మాణాత్మక చర్చలు ఆచరణాత్మక సంస్కరణల ద్వారా మాత్రమే పట్టణాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. రియల్ ఎస్టేట్ రంగం తదుపరి దశ వృద్ధికి అత్యంత అవసరమైన నియంత్రణ సమన్వయం, పెట్టుబడిదారుల నమ్మకం, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం వంటి అంశాలపై ఈ సదస్సు ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందన్నారు. జాతీయ పట్టణ రియల్ ఎస్టేట్ అభివృద్ధి సదస్సు 2026 దేశవ్యాప్తంగా భారీ స్థాయిలో ప్రతినిధులను ఆకర్షించనుందన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇంటర్ బోర్డు ముందు ధర్నా



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్: తెలంగాణ ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలలో ఫిబ్రవరి 3 మరియు 4 వ తేదీలలో మాల్ ప్రాక్టీస్ కు పాల్పడి మాస్ కాపీయింగ్ చేసిన ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, వారిని తక్షణమే అరెస్టు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. మాస్ కాపేయింగ్ కు పాల్పడిన కళాశాలలపై చర్యలు తీసుకుని, బ్యాక్ లిస్టులో పెట్టాలని వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఇంటర్ బోర్డు కార్యాలయాన్ని ఎస్ ఎఫ్ ఐఆధ్వర్యంలో ముట్టడించి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐరాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్ రజినీకాంత్, టి. నాగరాజు మాట్లాడుతూ కార్పోరేట్ విద్యాసంస్థలు ప్రాక్టికల్స్ పేరుతో చేస్తున్న వ్యహారాలు సరికావని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రాక్టికల్స్ ను పకడ్బందీగా నడిపే ఇంటర్ బోర్డు, కార్పోరేట్ కళాశాలలలో కూడా పక్కడబందీగా నిర్వహించాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. మమత, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె. అశోక్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కార్యదర్శి కార్తీక్. రాష్ట్ర కమిటీ సభ్యులు లెనిన్, అవినాష్, జె. రమేష్, నాయకులు నాగేందర్,పాల్గొన్నారు.

# అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంగా 'ధనిక్ భారత్' విద్యా ఉద్యమం



- తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ విద్య ప్రారంభం
- బాధ్యతాయుత పౌరులను తీర్చిదిద్దడమే మా లక్ష్యం
- ధనిక్ భారత్' డైరెక్టర్ మల్లవరపు బాలలత

కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ : విద్య దేశ అభివృద్ధికి ప్రధాన శక్తి అన్న దృఢ విశ్వాసంతో 'ధనిక్ భారత్' విద్యాసంస్థలు ప్రారంభమయ్యాయని సంస్థ డైరెక్టర్ మల్లవరపు బాలలత ప్రకటించారు. గురువారం హైద్రాబాద్ ఎల్ బి నగర్ కేంద్రంలోని యస్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో 9, 10వ తరగతి చదువుతున్న వివిధ పాఠశాలల విద్యార్థులకు 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి అవగాహన కార్యక్రమాన్ని 'ధనిక్ భారత్' సంస్థలు నలందా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాలలత మాట్లాడుతూ.. సమతుల్య వ్యక్తిత్వం, సామాజిక బాధ్యత కలిగిన పౌరులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా లాయిడ్ గ్రూప్ వ్యవస్థాపకుడు, ప్రముఖ పరిశ్రమకవేత్త విక్రం నారాయణరావు ఆధ్వర్యంలో ధనిక్ భారత్ విద్యాసంస్థలు రూపుదిద్దుకున్నాయని తెలిపారు. పరిశ్రమ అనుభవాన్ని విద్యతో అనుసంధానం చేస్తూ, ఇన్నోవేషన్ ఆధారిత బోధనా విధానాలు, క్రమశిక్షణ గల సంస్థాగత అభివృద్ధి.. ఇవే సంస్థ తత్వమని వివరించారు. తరగతి గదులలో భవిష్యత్ విద్యా కుసుమాలను తయారు చేసే లక్ష్యం తో విద్యను కేవలం పరీక్షలకే పరిమితం చేయకుండా నాయకత్వం, ఔత్సాహికత, దేశ నిర్మాణం వైపు దారి మళ్లించడమే తమ లక్ష్యమమని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టామని, ఐఐటీలు, మెడికల్ కాలేజీలు, యూపీఎస్సీ వంటి ఉన్నత విజయాలకు ఇంటర్మీడియట్ దశే పునాది అన్న స్పష్టమైన అవగాహనతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.అనేక మంది విజయవంతమైన యూపీఎస్సీ అభ్యర్థులు, ఐఐటీఎన్ఐటీ, ప్రీమియర్ మెడికల్ విద్య నేపథ్యాల నుంచే వచ్చారని గుర్తు చేస్తూ.. ఐఐటీ, జేఈఈ, నీట్ కోసం ఇంటిగ్రేటెడ్ ఇంటర్మీడియట్ ప్రోగ్రామ్స్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. తక్కువ మంది విద్యార్థి, ఎక్కువ మంది అధ్యాపకులు ప్రత్యేకం శ్రద్ధ, దృష్టి సారించి వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం, స్థైర్యాన్ని పెంపొందించడమే తమ లక్ష్యమన్నారు. విద్యార్థులకు ఒత్తిడి లేకుండా విద్యా వాతావరణంతో పాటు కౌన్సిలింగ్ ద్వారా మానసిక ధైర్యం, జీవన లక్ష్యాలపై స్పష్టత కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సభ్యుడు విక్రం అజయ్ బాబు విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ధనిక్ భారత్' విద్యాసంస్థల బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ విక్రం సురేంద్ర బాబు, అళ్ల గిరిబాబు, డాక్టర్ సలీం, నలందా గ్రూప్ అఫ్ స్కూల్ కరస్పాండెంట్ రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, డైరెక్టర్ రామమూర్తి, పుడమి గ్రూప్ అఫ్ స్కూల్ కరస్పాండెంట్ కోప్పక వెంకటేశ్వర్ రావు, లయోలా గ్రూప్ అఫ్ స్కూల్ కరస్పాండెంట్ సత్యం, విద్యావంతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సామవేదంకు కేవీ పురస్కారం..!!



ముషేరాబాద్ మేజర్ న్యూస్ : ధర్మ స్థాపన కోసం సామవేదం షణ్ముఖ శర్మ ప్రపంచ వ్యాప్తంగా భారతీయ అధ్యాత్మిక ప్రచారం చేస్తున్న ఋషి అని పుష్పగిరి పీఠం విద్యాశంకర భారతీ స్వామి ప్రశంసించారు త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై వంశీ ఇంటర్నేషనల్ ఇండియా నిర్వహణ లో ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె వి రమణ జన్మ దిన సందర్భం గా విఖ్యాత అధ్యాత్మిక ప్రవచన కారుడు సామవేదం షణ్ముఖ శర్మ కు వంశీ రమణాచారి జాతీయ జీవిత సాఫల్య పురస్కార ప్రదానం సభ జరిగింది విద్యా శంకర భారతీ స్వామి పురస్కారం డాక్టర్ రమణ తో కలిసి అందజేసి మాట్లాడారు జ్ఞాన సరస్వతి షణ్ముఖ శర్మ అన్నారు ఆనందం అనంతం అట్టి అనంతం ఇన ఆనందం ఆధ్యాత్మిక లో ఉంది అని వివ రించారు రమణా చారి జీవితం అంత ఐ ఎ ఎస్ అధికారిగా పదవీ విరమణ తరువాత కూడా కళా సేవ ప్రజా సంక్షేమ కోసం రమణీయ గా పని చేసిన మహా వ్యక్తి అన్నారు అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం మాట్లాడుతూ పాత్రికేయ రంగంలో విశేష కృషి అధ్యాత్మిక రంగం లో ప్రతిభ గీత రచయిత ఇలా ఆరు ముఖాల తో వెలుగొందు వారు షణ్ముఖ శర్మ అని అభివర్ణించారు స్పందన ప్రసంగం లో షణ్ముఖ శర్మ మాట్లాడుతూ అన్ని శాస్త్రాలు వేదాలు లో ఉన్నాయి అన్నారు రమ ణా చారి జీవితం యువత అధ్యయనం చేస్తే వృతి ధర్మం జీవిత చరిత్ర స్ఫూర్తి ఇస్తుంది అన్నారు జీవిత సాఫల్యం రమణా చారి గా భావించి తీసు కున్నాను అని చెప్పారు వేదిక పై నటుడు తనికెళ్ల భరణి దర్శకుడు రేలంగి నరసింహారావు తదితరులు రమణా చారి దంపతులు రాధిక ముంగిపూడి వంశీ రామరాజు సుంకర పల్లి శైలజ తదితరులు పాల్గొన్నారు రాఘవ తేజ ఖ్యాతి ప్రార్థనా గీతం అలపించారు వేదికపై వై ఎస్ రామకృష్ణ గీతాంజలి గానం ఆకట్టుకుంది

# గన్ ఫౌండ్రీ లో అబ్బురపడేలా అభివృద్ధి పనులు ప్రారంభం

- రూ.5 కోట్ల 59 లక్షల పనులకు శంకుస్థాపనలు - ప్రారంభించిన ఎమ్మెల్యే రాజాసింగ్, కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీష్వ

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గన్ ఫౌండ్రి డివిజన్ వాసులను అబ్బురపరిచేలా రూ 5 కోట్ల 59 లక్షల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రారంభించారు. గురువారం స్థానిక కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ బీష్వా ఆధ్వర్యంలో జరిగిన ఈ శంకుస్థాపనలకు ఎమ్మెల్యే టి రాజా సింగ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు భీష్మ ఓ ప్రకాష్ , కార్పొరేటర్ శంకర్ యాదవ్, డిప్యూటీ కమిషనర్ ఉమా ముఖ్య అతిథులుగా హాజరై వివిధ పనులకు శంకుస్థాపనలు చేశారు.రూ. 12 లక్షలతో బిర్లా మందిర్ నవబాద్ పహాడ్ బస్తీలో కమిటీ హాల్ , రూ 2 లక్షలతో గన్ ఫౌండ్రీ లోని దుర్గ భవాని టెంపుల్ వద్ద తాండూర్ స్టోన్ బండలు పనీ, రూ.11 లక్షలతో గన్ ఫౌండ్రీ కమ్యూనిటీ హాల్ పునరుద్ధరణ పనులు, రూ 3 కోట్లతో నేతాజీ నగర్ కాలనీ లో రైన్ వాటర్ నాలా పనులు, రూ . 9 లక్షలతో ప్రగతి సొసైటీ రామకోటి వద్ద సీసీ రోడ్డు పనులు, రూ .9 లక్షలతో కంద స్వామి లైన్ లో సిసి రోడ్ పనులు, రూ .16 లక్షలతో రాంకోట్ మహంకాళి టెంపుల్ వద్ద సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా రూ.2 కోట్లతో రెనోవేషన్ పనులు పూర్తయిన విక్టోరియా ప్లేగ్రౌండ్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాకేష్, వివేక్,



శ్రీకాంత్, రంజిత్, సురేష్, కిషోర్, చంద్రశేఖర్, రాజశేఖర్, నిర్మల్, సాయి గౌడ్, సుదర్శన్, శ్యామ్ రావు, వెంకట్, హరి, రాజేష్, సురేందర్ శర్మ, విజయ్ సింగ్, అజయ్ తుల్సన్, శ్రీకాంత్, శైలేందర్, విజయ్, అవినాష్, దేవరాజ్, దీపక్, రంజిత్ ప్రకాష్,చందు బాయ్, డేవిడ్, అంతోని, అరవింద్, జ్ఞానేశ్వర్, మల్లేష్, నితిన్ జైస్వాల్, నితీష్, మహేష్, కావ్య, రేఖ, విమల, అరుణ, శోభ,కేశవి కల్పన,సీనియర్ నాయకులు,కార్యకర్తలు, మహిళలు, బస్తి పెద్దలు, బస్తివాసులు పాల్గొనడం జరిగింది.

# మోచి సంఘం గురు మహారాజ్ పూజకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఎల్బీ ఎస్ నగర్లో గురువారం మోచి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గురు మహారాజ్ పూజ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గురు మహారాజ్ చిత్రపటానికి పూజలు నిర్వహించి సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్తో పాటు కూతాడి రాములు, బిక్షపతి, సుదర్శన్ రెడ్డి, శంకర్ గౌడ్, మొగిలి ముదిరాజ్, ఉదయ్, లక్ష్మణ్, సంజీవ్, రామ్, సతీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. పూజ అనంతరం సంఘం నిర్వహిస్తున్న సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలపై చర్చించారు.

# అడ్వకేట్ స్వప్నపై హత్య ఘటన న్యాయవ్యవస్థను కలిచివేసింది

కూకట్ పల్లిలో విధుల బహిష్కరణతో న్యాయవాదుల నిరసన



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : చేవెళ్లలో న్యాయవాది స్వప్నపై జరిగిన హత్యాయత్నం ఘటన న్యాయవ్యవస్థను దిగ్భ్రాంతికి గురిచేసిందని కూకట్ పల్లి కోర్టు బార్ అసోసియేషన్ పేర్కొంది. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులు కోర్టు విధులను పూర్తిగా బహిష్కరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. న్యాయవాదుల భద్రతపై నెలకొన్న నిర్లక్ష్య ధోరణికి ఈ ఘటన నిదర్శనమని బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి. గోవర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పౌరుల హక్కులు, న్యాయ పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న న్యాయవాదులే భద్రత లేని పరిస్థితుల్లో పని చేయాల్సి వస్తుండటం ఆందోళనకరమని ఆయన వ్యాఖ్యానించారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలులోకి వస్తేనే న్యాయవాదులకు భద్రత కలుగుతుందని, లేనిపక్షంలో ఇలాంటి దాడులు మళ్లీ మళ్లీ జరుగుతూనే ఉంటాయని హెచ్చరించారు. ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో చట్టబద్ధం చేయాల్సిన బాధ్యత ఉందని, ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు ఏకమై పాలకులపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ నిరసన కార్యక్రమంలో కూకట్ పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షులు భీమయ్య, సహాయ కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, కోశాధికారి షరీఫ్ పాల్గొన్నారు. మహిళా న్యాయవాద ప్రతినిధులు బివిఎన్ లత, సుశీల లావణ్య, అఖిలా రావు, అర్చన, వినోదతో పాటు పలువురు సీనియర్ న్యాయవాదులు హాజరై అడ్వకేట్ రక్షణ చట్టం ఆవశ్యకతపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## శివ స్వాముల పాదయాత్ర ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :గురువారం నాడు మూసాపేట మున్సిపల్ కార్యాలయం సమీపంలోని హనుమాన్ దేవాలయం నుంచి శివ స్వాముల పాదయాత్ర కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు గారు జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. శివ భక్తుల భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించిన ఈ పాదయాత్ర సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. పాదయాత్రలో పాల్గొన్న శివ స్వాములు క్రమశిక్షణతో సాగుతూ శివనామస్మరణతో పరిసరాలను ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు మాట్లాడుతూ, శివ స్వాముల పాదయాత్రలు ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా సామాజిక సమరసతకు దోహదపడతాయని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఆలయ నిర్వాహకులు, స్థానికులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పాదయాత్ర కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిమయ వాతావరణంలో కొనసాగింది.

# ఆకట్టుకున్న నియతి నితిన్ కూచిపూడి అరంగేట్ర ప్రదర్శన





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 5 : అక్షధ స్కూల్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ప్రముఖ నాట్య గురువు నిహంత్రి రెడ్డి శిష్యురాలు , నితిన్ విశ్వనాథ్, లత నితిన్ దంపతుల కుమార్తె నృత్య కళాకారిణి కుమారి నియతి నితిన్ కూచిపూడి అరంగేట్రా ప్రదర్శన భారతీయ విద్యా భవన్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ రావు పాల్గొని కార్పొరేట్ కమ్యూనికేషన్స్ అండ్ పబ్లిక్ అఫైర్స్, ఈస్ట్-వెస్ట్ సీడ్ ఇండియా హెడ్ ఆనంద తుమ్ముగోటి,
జి.వి. అన్నారావు, ప్రముఖ కళాకారిణి ప్రభా నటరాజ్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పాలన్నారు. ప్రాశ్చాత్య సంస్కృతిని విడనాడి భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రోత్సహించాలన్నారు.
నియతి నితిన్ భవిష్యత్తులో మరిన్ని ప్రదర్శనలు ప్రదర్శించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నియతి నితిన్ ప్రదర్శించిన పలు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# అధికారులు ఆపినా ఆగని అక్రమ నిర్మాణం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలోని చిలకల గూడ, భవాని నగర్‌లో ఇష్టానుసారంగా ప్రభుత్వ పరిమితులు మించి అక్రమ నిర్మాణం కొనసా గిస్తున్నారని టౌన్ ప్లానింగ్ అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేసారు. ఫిర్యాదులపై ఆ నిర్మాణాన్ని అధికారులు ఆపివేయగా మరల అధికా రులకు తెలియ కుండా అక్రమంగా నిర్మాణం కొనసాగి స్తున్నారని స్థాని కులు ఫిర్యాదు చేస్తున్నారు. వెంటనే టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు ఆ నిర్మాణం పై తగుచర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# హస్తినాపురం అగ్రికల్చర్ కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటినుండి హస్తినాపురం డివిజన్ కు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ సుజాత నాయక్ తెలిపారు. డివిజన్ పరిధిలోని అగ్రికల్చర్ కాలనీలో మూడు కోట్ల రూపాయలతో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, కోశాధికారి జితేందర్ రెడ్డి తో కలిసి గురువారం పనులను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల కాలంలో కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. అగ్రికల్చర్ కాలనీలో బీటీ రోడ్లు, సిసి రోడ్లు ముమ్మరంగా చేపట్టనున్నట్లు తెలిపారు. అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్ నగరం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో కోట్లాది రూపాయల నిధులతో ఎస్ ఎన్ డి పి నాలా పనులు, డ్రైనేజీ నిర్మాణ పనులు ,సీసీ రోడ్డు నిర్మాణ పనులు ,బిటి రోడ్డు నిర్మాణ పనులు, కొత్త కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేసినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా కాలనీలో అభివృద్ధి కోసం కాలనీవాసులు నిధులు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అనేక కాలనీలో పార్కుల అభివృద్ధి చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు గురువారెడ్డి, శాస్త్రి,రాజశేఖర్ రెడ్డి,బుచ్చి రెడ్డి ,చంద్రశేఖర్ రెడ్డి,జ్యోతి, వనిత,శిల్ప, గాయత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నరసింహ, సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ మాస్టర్ గేమ్స్‌కు భారత మాస్టర్ క్రీడాకారుల వీడ్కోలు సభ



హైదరాబాద్, మేజర్ న్యూస్: వరల్డ్ మాస్టర్ గేమ్స్2026లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించనున్న మాస్టర్ క్రీడాకారులకు హైదరాబాద్‌లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలు 2026 ఫిబ్రవరి 5 నుంచి ఫిబ్రవరి 15 వరకు అబుదాబిలో జరగనున్నాయి. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్సీఈఆర్టీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో పలువురు ప్రముఖులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఒలింపిక్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులు ఎ.పి. జితేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, మాస్టర్ క్రీడాకారులు అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మాస్టర్ గేమ్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఛైర్మన్ డాక్టర్ కె. రామ్ రెడ్డి, యునైటెడ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బి. లక్ష్మణ్, కార్యదర్శి డాక్టర్ వై. రామారావు, వైస్ ప్రెసిడెంట్ శ్రీ జి. రవీంకాత్ శర్మ, తెలంగాణ త్రో బాల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ టి. కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ప్రముఖులు మాట్లాడుతూ మాస్టర్ క్రీడాకారుల కృషిని ప్రశంసిస్తూ, వారి నిబద్ధత యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. అంతర్జాతీయ పోటీల్లో భారత పతాకాన్ని ఎగరవేసేలా క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం మాస్టర్ క్రీడల ప్రోత్సాహానికి, క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు.

# రమాదేవి పదవీ విరమణ





ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : గ్రామీణ గ్రంథ పాలకురాలు ,శాఖా గ్రంథాలయం(బోధన్)లో బాధ్యతలు వహించిన పి.రమాదేవి మస్తాన్‌రావు ఉద్యోగవిరమణ చేసారు. వృత్తినే దైవంగా భావించి తమ విధులలో గత 40 సంవత్సరాలుగా ఉన్నతమైన వ్యక్తిత్వంలో అందరికి ఆదర్శంగా నిలిచి ఎంతో మంది గ్రంథాలయ పాఠకులకు సేవలను అందించి ఉద్యోగ విరమణ చేసారు. నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, పి.బుగ్గారావు (కార్యదర్శి జిల్లా గ్రంథాలయ సంస్థ నిజామాబాద్), హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ చిక్కడపల్లి సిటీసెంట్రల్ లైబ్రరీ గ్రేడ్2 లైబ్రేరియన్ సీతామహాలక్ష్మి ఈ పదవీవిరమణకార్యక్రమంలో పాల్గొని రమాదేవి సేవలను కొనియాడారు. అభినందించారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో శేరిలింగంపల్లి బిజెపి నేతలు

కరీంనగర్ లో బిజెపిని గెలిపించాలని ప్రచారం చేస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు



హైదరాబాద్, మేజర్ న్యూస్:కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ బలపరిచిన బిజెపి అభ్యర్థి రెడ్డవేణి లావణ్య గారిని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు గారు బిజెపి అభ్యర్థి రెడ్డవేణి లావణ్య గారితో కలిసి ఇంటింటికి తిరిగి కరపత్రం ద్వారా ప్రచారం చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రజల నుండి ఈ ప్రచారానికి విశేష స్పందన లభించింది ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ గారు కరీంనగర్ పట్టణాన్ని చేసిన అభివృద్ధి రెడ్డవేణి లావణ్య గారిని గెలిపిస్తారని అలాగే కరీంనగర్ అత్యధిక కార్పొరేషన్ సీట్లు గెలుచుకొని మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు రాఘవేందర్ రావు, గోపాలరావు, వేణు తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ అవగాహనకు అరీట్ హాస్పిటల్స్ 'మైండ్‌ఫుల్ మైల్ స్టోన్స్ సైక్లోథాన్' ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, క్యాన్సర్ నివారణ, ప్రారంభ దశలో గుర్తింపుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అరీట్ హాస్పిటల్స్ మైండ్‌ఫుల్ మైల్ స్టోన్స్ సైక్లోథాన్ – ఎడిషన్ 1 ను అధికారికంగా ప్రారంభించింది. ఈ సైక్లోథాన్ ఫిబ్రవరి 22న నిర్వహించబడుతుంది. ఇది ఇకపై ప్రతి సంవత్సరం జరిగే వార్షిక కార్యక్రమం. సేవా కార్యక్రమం: ఈ సైక్లోథాన్ ద్వారా వచ్చే మొత్తం ఆదాయాన్ని క్యాన్సర్ బాధితుల సంరక్షణ, స్క్రీనింగ్ మరియు అవగాహన వంటి దాతృత్వ కార్యక్రమాలకు వినియోగించనున్నారు. ముఖ్య అతిథి: ప్రముఖ సినీ నటి ఐశ్వర్య రాజేష్ ఈ కార్యక్రమంలో పాల్గొని, నగర ప్రజలందరూ సైక్లోథాన్‌లో పాల్గొని ఆరోగ్యకరమైన చర్చలకు దారితీసేలా మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. డాక్టర్ విజయ్ కరణ్ రెడ్డి (డైరెక్టర్ ఆఫ్ ఆంకాలజీ మాట్లాడుతూ ప్రతి రోగి క్యాన్సర్ ప్రయాణం ప్రత్యేకమైనదే. అందుకే ఈ ఏడాది థీమ్ యునైటెడ్ బై యూనిక్ ను మేము స్వీకరించాం. క్యాన్సర్ చికిత్సలో మనుషులను కేంద్రంగా ఉంచి, స్క్రీనింగ్ మరియు సకాలంలో చికిత్స ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడమే మా లక్ష్యం. గా పేర్కొన్నారు. డా. విజేందర్ రెడ్డి టి. (ఛైర్మన్, అరీట్ హాస్పిటల్స్) మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ కేవలం చికిత్సకే పరిమితం కాదు; సమాజానికి అవగాహన కల్పించడం కూడా మా బాధ్యత. ఈ సైక్లోథాన్ ద్వారా ప్రజలను ఏకం చేయడం వల్ల అవగాహన దైనందిన జీవితంలో భాగమవుతుందన్నారు. పి. వెంకట్రామన్ (రేస్ డైరెక్టర్) మాట్లాడుతూ కదలికే ఒక ఔషధం. శారీరక చలనాన్ని క్యాన్సర్ అవగాహనతో అనుసంధానించడం అరీట్ హాస్పిటల్స్ వేసిన గొప్ప ముందడుగు అన్నారు. నమోదు ప్రక్రియ: ఈ సందర్భంగా సైక్లోథాన్ పోస్టర్‌ను ఆవిష్కరించి, పాల్గొనేవారి రిజిస్ట్రేషన్ ప్రక్రియను అధికారికంగా ప్రారంభించారు. ఆసక్తి గల వారు ఈ కార్యక్రమంలో పాల్గొని క్యాన్సర్ వ్యతిరేక పోరాటంలో భాగస్వాములు కావాలని ఆసుపత్రి యాజమాన్యం కోరింది.

# దేశవ్యాప్త సమ్మెకు జిహెచ్ఎంసి కార్మికులకు పిలుపు




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక నిర్ణయాలను రద్దు చేయాలని, కార్మికుల హక్కులను పరిరక్షించాలని కోరుతూ ఈ నెల 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో జిహెచ్ఎంసి కార్మికులు ఐక్యంగా పాల్గొనాలని ఉద్యోగ, కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. కార్మిక చట్టాలను బలహీనపరిచే నాలుగు కార్మిక నియమావళులు, విద్యుత్ సవరణ చట్టం, విత్తన సవరణ బిల్లు, బీమా రంగంలో విదేశీ పెట్టుబడులకు పూర్తి అనుమతి వంటి నిర్ణయాలను వెంటనే ఉపసంహరించాలంటూ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్మిక వర్గం దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దు చేసి కొత్త నియమావళులు తీసుకురావడం కార్మికుల హక్కులను హరిస్తోందని సంఘాలు ఆరోపించాయి. పెట్టుబడిదారులు, పెద్ద సంస్థలకు అనుకూలంగా విధానాలు రూపొందిస్తూ కార్మికుల భద్రతను ప్రమాదంలోకి నెట్టుతున్నారని విమర్శించారు. గతంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన సమ్మెల ఫలితంగా ఈ నియమాలను తాత్కాలికంగా నిలిపివేయగలిగామని, ఇప్పుడు మళ్లీ అమలు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక విధానాల కారణంగా నిరుద్యోగం, ధరల పెరుగుదల తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయని కార్మిక సంఘాలు పేర్కొన్నాయి. స్థిర ఉద్యోగాలను తగ్గించి కాంట్రాక్ట్ విధానాన్ని పెంచడం ద్వారా కార్మికులను అస్థిర పరిస్థితుల్లోకి నెట్టుతున్నారని ఆరోపించాయి. ప్రజల ఆస్తులైన రవాణా, సమాచార, ఇతర మౌలిక రంగాలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం దేశ ప్రయోజనాలకు విరుద్ధమని సంఘాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో జిహెచ్ఎంసి పరిధిలో పనిచేస్తున్న అన్ని కార్మికులు, ఉద్యోగులు ఈ నెల 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. కార్మికుల హక్కులను కాపాడుకోవడం, ఉద్యోగ భద్రతను సాధించడం కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు. ఈ సమ్మె ద్వారా కార్మిక సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని సంఘాలు కోరాయి.

# బసవతారకం ఆసుపత్రిలో రూ. 2 కోట్లతో అత్యాధునిక క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సు ప్రారంభం

### ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా రెండో స్క్రీనింగ్ బస్సును ప్రారంభించిన చైర్మన్ శ్రీ నందమూరి బాలకృష్ణ

హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలను చైర్మన్ నందమూరి బాలకృష్ణ ప్రారంభించారు. అత్యాధునిక స్క్రీనింగ్ బస్సు ప్రారంభం: క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించే లక్ష్యంతో సుమారు రెండు కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో రూపొందించిన రెండవ అత్యాధునిక క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సును నందమూరి బాలకృష్ణ లాంఛనంగా ప్రారంభించారు. ఈ బస్సులో డిజిటల్ ఎక్స్-రే, డిజిటల్ మామ్మోగ్రామ్, మరియు డిజిటల్ అల్ట్రాసౌండ్ వంటి అత్యాధునిక యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. బస్సును ప్రారంభించిన అనంతరం స్వయంగా బాలకృష్ణ గారు డ్రైవ్ చేసి సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపారు. బ్రాకీ థెరపీ వార్డు: గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ చికిత్సలో కీలకమైన బ్రాకీ థెరపీ యొక్క ఆధునీకరించిన వార్డును ప్రారంభించారు. ఇందులో సరికొత్త ఆపరేషన్ థియేటర్లు మరియు మోల్డింగ్ యూనిట్లు అందుబాటులోకి వచ్చాయి. క్యాన్సర్ రిస్క్ అసెస్మెంట్ యాప్: రోగికి క్యాన్సర్ వచ్చే ముప్పును అంచనా వేసేందుకు అభివృద్ధి చేసిన ప్రత్యేక మొబైల్ యాప్‌ను ఆవిష్కరించారు. క్యాన్సర్ పదజాల కోశం: సామాన్య రోగులకు వైద్య పరిభాష సులభంగా అర్థమయ్యేలా పెద్ది సాంబశివరావు క్రోఢీకరించిన పుస్తకాన్ని విడుదల చేశారు. చైర్మన్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ మా తండ్రి ఆశయాలకు అనుగుణంగా ధనిక, పేద తారతమ్యం లేకుండా అందరికీ నాణ్యమైన చికిత్స అందిస్తున్నాం. ఇప్పటికే ఒక బస్సు ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో 3 లక్షల మందికి పైగా స్క్రీనింగ్



నిర్వహించాం. ఈ రెండో బస్సు ద్వారా మరిన్ని మారుమూల ప్రాంతాలకు సేవలను విస్తరిస్తాం. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి ప్రత్యేక నిధితో ఉచిత వైద్యం అందిస్తున్నాం అని పేర్కొన్నారు.
మానవత్వం చాటుకున్న దాతృత్వం: ఖమ్మంకు చెందిన కె. రామచంద్రరావు గారు రోగుల సౌకర్యార్థం అందజేసిన 40 వీల్ ఛైర్లను బాలకృష్ణ స్వీకరించారు. వారి సేవను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమం ముగింపులో స్వయంగా రోగుల వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న బాలకృష్ణ, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సీఈఓ డాక్టర్ కె. కృష్ణయ్య, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి.ఎస్. రావు, ట్రస్ట్ బోర్డు సభ్యులు జె.ఎస్.ఆర్. ప్రసాద్ మరియు ఇతర వైద్య నిపుణులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బసవతారకం ఆసుపత్రిలో తమిళనాడు ప్రభుత్వ వైద్యులకు గైనకాలజికల్ ఆంకాలజీలో శిక్షణ



హైదరాబాద్, మేజర్ న్యూస్: దేశవ్యాప్తంగా క్యాన్సర్ వైద్య సేవలను బలోపేతం చేసే దిశగా బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ? రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ మరో కీలక మైలురాయిని అధిగమించింది. తమిళనాడు ప్రభుత్వ వైద్యశాలల్లో పనిచేస్తున్న సర్జికల్ ఆంకాలజిస్టులకు గైనకాలజికల్ ఆంకాలజీలో అందించిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. తమిళనాడు ప్రభుత్వం, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మరియు జపాన్ అంతర్జాతీయ సహకార సంస్థ (జిక)సంయుక్తంగా చేపట్టిన "టిఎన్ఎన్‌సిడి (ఆంకాలజీ) ప్రాజెక్ట్" కింద ఈ శిక్షణ నిర్వహించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వ వైద్యుల నైపుణ్యాలను పెంపొందించడానికి శిక్షణా సంస్థగా ఎంపిక చేయబడింది. శిక్షణ పొందిన వారు: తమిళనాడుకు చెందిన సర్జికల్ ఆంకాలజిస్టులు, అనస్థీషియాలజిస్టులు మరియు నర్సింగ్ సిబ్బంది. ముఖ్య ఉద్దేశ్యం: గైనకాలజికల్ క్యాన్సర్ల గుర్తింపు, అధునాతన శస్త్రచికిత్స పద్ధతులు, కచ్చితత్వంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడం మరియు చికిత్స ప్రోటోకాల్‌లను అభివృద్ధి చేయడం. మార్గదర్శకులు: మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి. సుబ్రహ్మణ్యేశ్వర రావు నేతృత్వంలో డాక్టర్ ఆర్. రాజగోపాలన్, డాక్టర్ జీబా ఉసోఫీ, డాక్టర్ రాహుల్ సురపనేని, డాక్టర్ బసంత్ రాయాని, డాక్టర్ విభ నాయక్ బృందం ఈ శిక్షణను పర్యవేక్షించింది. ఈ సందర్భంగా డాక్టర్ టి. సుబ్రహ్మణ్యేశ్వర రావు మాట్లాడుతూ, ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ఆంకాలజిస్టులకు అధునాతన నైపుణ్యాలను అందించడం ద్వారా, వేలాది మంది పేద రోగులకు మెరుగైన వైద్యం అందుతుందని మేము ఆశిస్తున్నాము. ఈ ప్రాజెక్టులో భాగస్వాములవ్వడం మాకు గర్వకారణం," అని అన్నారు. తమిళనాడు ప్రభుత్వం మరియు జైకా (జిక) ప్రతినిధులకు ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసింది. నాణ్యమైన క్యాన్సర్ చికిత్స దేశంలోని ప్రతి మూలకు చేరాలనే లక్ష్యంతో తాము నిరంతరం కృషి చేస్తామని సంస్థ ప్రకటించింది.

# రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు తగవు

### బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆరోగ్య రెడ్డి తీవ్ర విమర్శ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై చేసిన వ్యాఖ్యలు అనుచితమైనవని, అవి తీవ్రంగా అభ్యంతరకరమని బాలాజీ నగర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆరోగ్య రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఘాటుగా స్పందించారు. ప్రజల చేత ఎన్నికైన ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి, పరిపాలనలో ఎదురవుతున్న వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు వ్యక్తిగత దూషణలకు దిగడం దురదృష్టకరమని ఆరోగ్య రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న ప్రజాసమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఆ అసమర్థతను దాచిపెట్టేందుకే మాజీ ముఖ్యమంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ప్రాణాలు లెక్కచేయకుండా ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించారని, అనంతరం పదేళ్ల పాలనలో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన నాయకుడిపై ఈ తరహా వ్యాఖ్యలు చేయడం తగదని ఆయన స్పష్టం చేశారు. రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినా, అవి హద్దులు దాటకూడదని ఆరోగ్య రెడ్డి హితవు పలికారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ఆ వైఫల్యమే ముఖ్యమంత్రి మాటల్లో స్పష్టంగా కనిపిస్తోందని ఆయన అన్నారు. పాలన చేతకాకపోతే మాటల దాడులతో కాలం గడపడం కాకుండా, ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సూచించారు.
ముఖ్యమంత్రి హోదాకు తగిన సంయమనం పాటించాలని, మాజీ ముఖ్యమంత్రిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆరోగ్య రెడ్డి డిమాండ్ చేశారు.

# అమెరికా గ్రీన్ కార్డుకు సువర్ణావకాశం

### - హైద్రాబాద్లో 9న ఈబీ-5 వీసాపై ప్రత్యేక సెమినర్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: అమెరికాలో పెట్టుబడి ద్వారా శాశ్వత నివాసం (గ్రీన్ కార్డ్) పొందాలనుకునే భారతీయ ఇన్వెస్టర్ల కోసం నగరంలోని హైద్రాబాద్ ఫిబ్రవరి 9 తేదీ ది కోరం వేదికగా ఈనెల 11వ తేదీన సెమినార్ నిర్వహించనున్నట్లు అంతర్జాతీయ ఇమ్మిగ్రేషన్ అటార్నీ నడదూర్ ఎస్ కుమార్ తెలిపారు. ఈ సెమినర్ సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ప్రవేశం ఉచితమన్నారు. అయితే, సీట్లు పరిమితంగా ఉన్నందున ముందస్తు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అన్నారు. ఆసక్తి గలవారు లా ఆఫీసెస్ ఆఫ్ నడదూర్ ఎస్ కుమార్ వెబ్‌సైట్ www.nskumarlaw.com సందర్శించవచ్చని తెలిపారు. 2026లో ఈబీ-5లో రాబోతున్న కీలక మార్పులు, సెప్టెంబర్ 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవడం గ్రాండ్‌ఫాదరింగ్ రక్షణ, పెట్టుబడి నిబంధనలపై అవగాహన కల్పించనున్నామని పేర్కొన్నారు. ఈ గడువులోపు దరఖాస్తు చేసుకున్న వారికి భవిష్యత్తులో ప్రోగ్రామ్ నిబంధనలు మారినా, పెట్టుబడి మొత్తాలు పెరిగినా, పాత నిబంధనల ప్రకారమే రక్షణ లభిస్తుందన్నారు. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో కుటుంబాలు భద్రత, వెసులుబాటు, శాశ్వతత్వాన్ని అందించే దీర్ఘకాలిక పరిష్కారాల కోసం చూస్తున్నాయన్నారు. పెట్టుబడిదారులకే కాకుండా, వారి జీవిత భాగస్వాములు, పిల్లలకు కూడా యూఎస్ శాశ్వత నివాసాన్ని అందించే అత్యంత ప్రత్యక్ష, నమ్మదగిన మార్గాలలో ఈబీ-5 వీసా ఒకటన్నారు. అయితే, 2026 ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని కల్పిస్తోందన్నారు. ఇటీవల కాలంలో భారతీయ పెట్టుబడిదారులలో ఈబీ-5 వీసా పట్ల ఆసక్తి గణనీయంగా పెరిగిందన్నారు. దీనికి ప్రధాన కారణాలు.. స్టూడెంట్ వీసాలపై అస్థిరత, హెచ్-1బీ వీసా బ్యాక్‌లాగ్‌లు, సాధారణ ఎంప్లాయ్‌మెంట్ గ్రీన్ కార్డ్ ప్రక్రియలో ఎదురయ్యే విపరీతమైన జాప్యం, కొత్తగా వచ్చిన గోల్డ్ కార్డ్ ప్రోగ్రామ్ వంటి అంశాలు, హై-నెట్-వర్త్ వ్యక్తులు, వారి కుటుంబాలు యూఎస్ శాశ్వత నివాసం కోసం మరింత నమ్మదగిన మార్గాలను అన్వేషిస్తున్న తరుణంలో ఈ సెమినార్ నిర్వహిస్తున్నారని తెలిపారు.

# స్టోర్ లేకపోయినా సమస్య లేదు ఫేస్ బుక్ లైవ్ ద్వారా 10 లక్షల సారీల విక్రయించిన ఐఎస్‌బీ పూర్వ విద్యార్థిని సంగీత రాజేష్ ఆన్‌లైన్ విక్రయాల్లో ఒక వినూత్నం ఇదీ!!



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఐఎస్‌బీ పూర్వ విద్యార్థిని, ఒకప్పుడు రెమీడియల్ టీచర్‌గా పనిచేసిన సంగీత రాజేష్ ఫేస్ బుక్ లైవ్ డిజిటల్ వేదికను వినూత్నంగా వినియోగించి, ఎవరూ ఊహించని విధంగా ఒక సారీ సామ్రాజ్యాన్ని నిర్మించారు. గత దశాబ్ద కాలంలో ఆమె ఫేస్ బుక్ లైవ్ వీడియోల ద్వారా సారీలను నేరుగా వినియోగదారులకు విక్రయించే ప్రత్యేకమైన డైరెక్ట్-టు-కన్స్యూమర్ (డీ2సీ) మోడల్‌ను అభివృద్ధి చేశారు. సంప్రదాయ తయారీదారులు, నేతన్నలు నేరుగా వినియోగదారుల స్మార్ట్‌ఫోన్లకు కలిపారు. ప్రారంభ దశలో పెద్ద రిటైల్ స్టోర్ లేకుండానే, 200కు పైగా ఫేస్ బుక్ లైవ్ షోల ద్వారా ఆమె ఇప్పటికే 10 లక్షల కు పైగా సారీలను విక్రయించారు. తద్వారా తాజాగా కళాకారులకు స్థిరమైన ఉపాధిగా మారడం విశేషం. వారి కళను దేశవ్యాప్తంగా వెలుగులోకి తీసుకువచ్చే వారధిగా సంగీత నిలుస్తున్నారు. ఇటీవల ఆమె హైదరాబాద్ బంజారా హిల్స్‌లో 5,000 చ.అ. విస్తీర్ణంలో సారీఎంపోరియంను ప్రారంభించారు. 15 వేలకు పైగా సారీలతో కూడిన ఈ స్టోర్ డిజిటల్‌గా నిర్మించిన సామ్రాజ్యానికి భౌతిక రూపంగా నిలుస్తోంది. అయినా, ఫేజ్‌బుక్ లైవ్ మోడల్‌నే తన ప్రధాన బలంగా కొనసాగిస్తానని ఆమె స్పష్టం చేస్తున్నారు. ఆమె కథ నూతన ఆలోచనలు, పట్టుదల, మరియు అభిరుచితో కూడిన ఒక స్ఫూర్తిదాయక వ్యాపార ప్రయాణంగా నిలుస్తోంది. సారీ రంగంలో ఫేస్ బుక్ లైవ్ కామర్స్ ను ప్రారంభించిన ముందడుగు వేసింది. దేశవ్యాప్తంగా ఉన్న హోల్‌సేల్ మార్కెట్లు, వర్క్‌షాప్‌లకు వెళ్లి, అక్కడి నుంచే 6 నుంచి 8 గంటల పాటు సాగే ఫేస్ బుక్ లైవ్ మారథాన్ షోల ద్వారా వందలాది సారీలను ప్రత్యక్షంగా ప్రదర్శిస్తుంటారు. ఒకే లైవ్ షోలో 5,000 వరకు సారీల విక్రయం, ఒక్క ఈవెంట్‌లోనే సుమారు రూ.50 లక్షల టర్నోవర్ సాధించడం ఆమె కు సాధారణ విషయమే కాదు. సోషల్ మీడియాలో ప్రసారమయ్యే ఈ ప్రత్యక్ష హోమ్-షాపింగ్ అనుభవం ద్వారా మధ్యవర్తులను తొలగించి, వినియోగదారులకు హోల్‌సేల్ ధరల్లోనే నాణ్యమైన సారీలను అందిస్తున్నారు. సంగీత చూపిస్తున్న ప్రత్యేక విధానం ఏమిటంటే ఆమె తరచూ సారీ తయారీ కేంద్రాలు, వీవర్స్ క్లస్టర్ల నుంచే లైవ్‌కు వస్తారు. సూరత్ సిల్క్ మిల్లులు కావొచ్చు, కాంచీపురం హ్యాండ్‌లూమ్ కేంద్రాలు కావొచ్చు, కలంకారి కళా హృదయ ప్రాంతాలు కావొచ్చు అక్కడికక్కడే కెమెరా ఆన్ చేసి, నేరుగా ప్రసారం చేస్తారు. దీంతో కొనుగోలుదారులు సారీ కొనడమే కాకుండా, భారతదేశపు ప్రసిద్ధ వస్త్ర సంప్రదాయాలకు వర్చువల్ టూర్ కూడా పొందుతారు. అమ్మకానికి కథను జోడించడం ద్వారా, సంప్రదాయ సారీ షాపింగ్‌ను ఒక ఆసక్తికరమైన "సారీ-టెల్లింగ్" అనుభవంగా మార్చారు. సంగీత విజయానికి సంబంధించిన గణాంకాలు ఆశ్చర్యపరిచేవే. పది సంవత్సరాల నిరంతర కృషితో ఆమె ఫేస్‌బుక్ లో 8.5 లక్షలకు పైగా ఫాలోవర్లతో కూడిన ఆన్‌లైన్కమ్యూనిటీని నిర్మించారు. రూ. 600 నుంచి రూ. 45 వేల వరకు ధరలున్నఆమె సారీలకు లైవ్ షోలలో డిమాండ్ ఉంది. "ఇన్ని సంవత్సరాల్లో నేను ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదు. పని అంటే నాకు పూజ లాంటిది" అని సంగీత అన్నారు. "ఈ ఒక్క మహిళ చేసే వ్యాపారం ఏటా 35 మిలియన్ డాలర్ల స్థాయిలో ఉండొచ్చు. నేతన్నల నుంచి నేరుగా సరుకు తీసుకొని, రిటైల్ ఖర్చులు తొలగించడం అద్భుతం," అని ఇంటెలిస్ట్ హోటల్స్ సీఈఓ ప్రశాంత్ రావు ఆరోర్ లింకెడ్ ఇన్ లో ప్రశంసించారు.

# హైదరాబాద్ మలబార్ గోల్డ్ స్టోర్‌లో మావోరీల సందడివారి ఆతిథ్యంలో ఇండో-న్యూజిలాండ్ సాంస్కృతిక వేడుక





తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రముఖ నగల విక్రయ సంస్థ మలబార్ గోల్డ్ ? డైమండ్స్, హైదరాబాద్‌లోని తమ ప్రతిష్టాత్మక స్టోర్‌లో న్యూజిలాండ్‌కు చెందిన మావోరీ సాంస్కృతిక ప్రతినిధి బృందానికి ఘనంగా ఆతిథ్యం ఇచ్చింది. వరల్డ్ ? అజ్: న్యూజిలాండ్ ఫెస్టివల్ కార్యక్రమంలో భాగంగా భారత్‌లో పర్యటిస్తున్న ఈ బృందం, ఇండో-న్యూజిలాండ్ దేశాల మధ్య ఉన్న సృజనాత్మక, సాంస్కృతిక సంబంధాలను చాటిచెప్పింది.మైలురాయి వంటి పర్యటన2025లో న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌లో మలబార్ గోల్డ్ తన స్టోర్‌ను ప్రారంభించిన కొద్ది కాలానికే ఈ పర్యటన జరగడం విశేషం. వ్యాపార విస్తరణతో పాటు అంతర్జాతీయ సంప్రదాయాల పట్ల తమకున్న గౌరవానికి ఈ కార్యక్రమం నిదర్శనమని సంస్థ పేర్కొంది.హాకా ప్రదర్శన, తెలుగు ఆతిథ్యంస్టోర్‌ను సందర్శించిన ప్రతినిధి బృందం తమ సంప్రదాయ హాకా నృత్యాన్ని ప్రదర్శించి కస్టమర్లను ఆకట్టుకుంది. వీరికి తెలుగు రాష్ట్రాల వారసత్వాన్ని ప్రతిబింబించే ప్రాంతీయ వంటకాలు, ప్రత్యేక జ్ఞాపికలతో మలబార్ సంస్థ స్వాగతం పలికింది. ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్ మాట్లాడుతూ.. మలబార్ గోల్డ్ ? డైమండ్స్ స్టోర్లను కేవలం నగలు అమ్మే చోటుగానే కాకుండా, వివిధ సంస్కృతులు, సమాజాలు కలిసే వేదికలుగా భావిస్తాం. న్యూజిలాండ్‌లో మా వ్యాపారాన్ని విస్తరిస్తున్న తరుణంలో, హైదరాబాద్‌లో మావోరీ బృందానికి ఆతిథ్యం ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలు పరస్పర గౌరవాన్ని, అవగాహనను పెంచుతాయని, భారతీయ బ్రాండ్లు ప్రపంచస్థాయిలో ఎదగడానికి ఇవి ఎంతో అవసరమని మేము నమ్ముతున్నాం అని పేర్కొన్నారు.

# కాచిగూడ ఇన్స్‌పెక్టర్‌కు సన్మానం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 5 : శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కాచిగూడ నూతన ఇన్స్‌పెక్టర్ ఎస్.రాజశేఖర్ అన్నారు. కాచిగూడ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టరుగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్‌ను కాచిగూడ పీఎస్‌లో బీఆర్ఎస్ నగర నాయకుడు, బీర్‌పూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ గోనె ప్రదీప్‌రావు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

# అక్రమ స్పా మసాజ్ సెంటర్లపై కెపిహెచ్‌బి పోలీసుల ఉక్కుపాదం

**- సూర్య కథనంతో అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం**

**- వరుస దాడులు నాలుగు అక్రమ సెంటర్లపై కేసులు నమోదు**

కేపిహెచ్బి మేజర్ న్యూస్:కేపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నడుస్తున్న స్పామసాజ్ సెంటర్లపై కేపిహెచ్బి పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఇటీవల సూర్య దినపత్రికలో గోకుల్ వసంత్‌నగర్, కేపిహెచ్బి ప్రాంతాల్లో అక్రమ మసాజ్ సెంటర్ల కార్యకలాపాలపై వెలువడిన కథనం పోలీస్ యంత్రాంగాన్ని కదిలించింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ప్రతిరోజూ సాయంత్రం వేళ ప్రత్యేక బృందాలతో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. గత మూడు రోజులుగా పలు ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు చేపట్టి, నాలుగు అక్రమ మసాజ్ సెంటర్లను గుర్తించి కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో పలువురిని అదుపులోకి తీసుకుని చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా, స్పా ముసుగులో జరుగుతున్న అక్రమ కార్యకలాపాలపై పోలీసులు కఠినంగా వ్యవహరించడంతో స్థానిక కాలనీవాసులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు తావివ్వకుండా నిరంతర నిఘా, తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.

# పని ఒత్తిడితో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆత్మహత్య




మియాపూర్,మేజర్ న్యూస్ : సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏపీ అనంతపురం జిల్లా తిలకుప్ప ప్రాంతానికి చెందిన సతీష్ (31) గచ్చిబౌలిలోని ఓ ప్రముఖ ఐటీ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. ఏడాది క్రితం రవళితో అతనికి వివాహం జరిగింది.స్వామినాయుడు, శ్రీదేవి దంపతుల మొదటి కుమారుడైన సతీష్ తన సోదరుడితో కలిసి మియాపూర్‌లోని బీకే ఎన్‌క్లేవ్‌లో నివాసం ఉంటున్నాడు. ఇటీవల సంక్రాంతి పండుగకు సతీష్ భార్య రవళి సొంతూరుకు వెళ్లింది. ఈ సమయంలో సతీష్ తన గదిలోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.ఎంతకూ బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన సోదరుడు తలుపులు బద్దలు కొట్టి చూడగా, సతీష్ చీరతో ఉరి వేసుకుని మృతి చెందినట్లు గుర్తించారు. స్థానికుల సహాయంతో మృతదేహాన్ని కిందకు దించి పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు.అనంతరం కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక విచారణలో పని ఒత్తిడిని తట్టుకోలేక సతీష్ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# గచ్చిబౌలిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా అరెస్టు




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి కొండాపూర్ లో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా ను గచ్చిబౌలి పోలీసులు అరెస్టు చేశారు.వారిలో ఇద్దరు నిర్వాహకులు, ముగ్గురు విటులు ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొండాపూర్ రాఘవేంద్ర కాలనీ సాయి బాలాజీ క్యూబికల్ అపార్ట్మెంట్ మొదటి అంతస్తులో నిర్వాహకులు షైక్ అన్వర్ అలియాస్ విజయ్, (32), ఎస్.గాయత్రీ (26) లు కొన్ని నెలల నుంచి వ్యభిచారం నిర్వహిస్తున్నారు. స్థానికంగా ఉంటున్న మహిళతో గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు గురువారం యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సిబ్బందితో దాడి చేసి నిర్వాహకులతో పాటు విటులు పల్లపు వంశీ కృష్ణ,పొన్నపాటి రాజారెడ్డి లను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. అనంతరం గచ్చిబౌలి పోలీసులు మాట్లాడుతూ ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఇండియన్ ఆయిల్, ఆకాశ ఎయిర్ భాగస్వామ్యం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, విమానయాన సంస్థ ఆకాశ ఎయిర్ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపాయి. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన వింగ్స్ ఇండియా 2026 వేదికగా సంతకాలు చేసుకున్నామని వెల్లడించాయి. ఆకాశ ఎయిర్ పర్యావరణ అనుకూల లక్ష్యాలకు మద్దతుగా ఎస్ఏఎఫ్ (సస్టైనబుల్ ఏవియేషన్ ఫ్యూయల్) సరఫరాకు ఇరు సంస్థల మధ్య ఒక సహకార ఫ్రేమ్‌వర్క్‌ను ఇది ప్రతిపాదిస్తుంది. విమాన ప్రయాణాల వల్ల వెలువడే గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడంలో ఎస్ఏఎఫ్ కీలక పాత్ర పోషిస్తుంది. ఏవియేషన్ రంగం నెట్-జీరో ఉద్గారాల దిశగా సాగడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగు. ఈ ఒప్పందం ప్రకారం ఇరు సంస్థలు ఎస్ఏఎఫ్ సరఫరా పరిమాణం, డెలివరీ ప్రాంతాలు, సమయపాలన, ముడి పదార్థాల వినియోగంపై కలిసి పని చేస్తాయి. ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏవియేషన్ బిజినెస్) కంట్రీ హెడ్ శైలేష్ ధర్, మార్కెటింగ్ హెడ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (సీసీ ? బ్రాండింగ్) కే జాన్ ప్రసాద్ మాట్లాడుతూ తక్కువ కార్బన్ ఇంధనాలను ప్రోత్సహించడంలో, వినియోగదారుల ఇంధన ప్రయాణంలో మద్దతు ఇవ్వడంలో మా నిబద్ధతకు ఈ ఒప్పందం నిదర్శనమన్నారు. ఇంధన ఉత్పత్తి, లాజిస్టిక్స్‌లో మాకున్న నైపుణ్యంతో ఎస్ఏఎఫ్ వినియోగాన్ని త్వరగా అందుబాటులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

# కేపిహెచ్‌బి కమ్యూనిటీ హాల్ భూముల విక్రయ ప్రతిపాదనకు వ్యతిరేకంగా ఎమ్మెల్యేకు వినతి

## ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం రెసిడెంట్స్ వెల్లడి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ ఫిబ్రవరి 5న కేపిహెచ్బి కాలనీ రెసిడెంట్స్, మహిళా సంఘాలు, వృద్ధులు, పెద్దలు, కేపిహెచ్బి ఎంఐజి రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిసి కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును  కలిసి కాలనీలోని పలు సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా కేపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్1లోని ఫేజ్ కమ్యూనిటీ హాల్ భూములను ప్రభుత్వం అమ్మడం లేదా లీజుకు ఇవ్వాలన్న ప్రతిపాదనపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. హౌసింగ్ బోర్డ్ కాలనీ ఏర్పడి నాలుగు దశాబ్దాలు గడిచినప్పటికీ, కామన్ ఎమినిటీగా ఉన్న ఏకైక కమ్యూనిటీ హాల్‌ను విక్రయించాలన్న ఆలోచన ప్రజావసరాలకు విరుద్ధమని రెసిడెంట్స్ పేర్కొన్నారు. ఆసియాలోనే అతిపెద్ద హౌసింగ్ బోర్డ్ కాలనీగా గుర్తింపు పొందిన కేపిహెచ్బి కాలనీలో ప్రజల కోసం ఉన్న ఈ ప్రజాభవనాన్ని ఎలా అమ్మగలరని ప్రశ్నించారు. పార్కింగ్ సమస్యలు, సామాజిక అవసరాలు దృష్టిలో పెట్టుకుని అక్కడ శాశ్వత కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, అలాగే డిజిటల్ లైబ్రరీ, యోగా సెంటర్‌లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పందిస్తూ, గత ప్రభుత్వాలు ఎప్పుడూ హౌసింగ్ బోర్డ్ భూములను విక్రయించిన దాఖలాలు లేవని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హౌసింగ్ బోర్డ్ భూములను వేలం వేసి సొమ్ము చేసుకునే ప్రయత్నాలు చేస్తోందని, ఇప్పటివరకు దాదాపు రూ.3,000 కోట్ల విలువైన భూములను వేలం వేసినట్టు ఆరోపించారు. ఈ చర్యలను ప్రశ్నిస్తున్న హౌసింగ్ బోర్డ్ రెసిడెంట్స్‌పై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. గత రెండున్నర సంవత్సరాలలో కూకట్ పల్లి నియోజకవర్గానికి ప్రభుత్వం కేవలం రూ.15 కోట్ల నిధులనే మంజూరు చేసిందని, ప్రజల నుంచి పన్నుల రూపంలో సుమారు రూ.300 కోట్లు వసూలు చేస్తున్నా అభివృద్ధికి తగిన నిధులు కేటాయించడం లేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కూకట్ పల్లి నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యంగా మారిందని అన్నారు.

కమ్యూనిటీ హాల్ భూముల విక్రయ ప్రతిపాదనను తిప్పికొట్టేందుకు అవసరమైతే కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధంగా ఉన్నామని రెసిడెంట్స్ స్పష్టం చేశారు. 200405లో ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డ్ హయాంలోనూ కమ్యూనిటీ హాల్ విక్రయానికి ప్రయత్నాలు జరగగా, అప్పట్లో ఎంఐజి రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కోర్టును ఆశ్రయించి ప్రజలకే ఈ భూములు చెందాలని తీర్పు సాధించిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఆ తీర్పు నేపథ్యంలో కమ్యూనిటీ హాల్ ఇప్పటికీ ప్రజల వినియోగంలో ఉందని తెలిపారు.

తెలంగాణ విభజన తరువాత ప్రస్తుతం తెలంగాణ హౌసింగ్ బోర్డ్ పరిధిలో ఉన్న ఈ భూముల విషయంలో మరోసారి న్యాయపోరాటానికి సిద్ధమవుతున్నట్లు రెసిడెంట్స్ ప్రకటించారు. ఈ అంశాన్ని అసెంబ్లీలో లేవనెత్తాలని ఎమ్మెల్యేను కోరగా, త్వరలో  ఎంపీ ఈటల రాజేందర్‌కు, తెలంగాణ హౌసింగ్ బోర్డ్ కమిషనర్, చైర్మన్‌లకు కూడా ప్రతినిధి పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం వచ్చే వరకు హౌసింగ్ బోర్డ్ కేపిహెచ్బి కాలనీ భూములు విక్రయించవద్దని డిమాండ్ చేస్తూ పోరాటాన్ని కొనసాగిస్తామని, భావితరాల ప్రయోజనాల కోసం ప్రజాభూములను కాపాడుకునేందుకు ఏకమై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నామని రెసిడెంట్స్ వెల్లడించారు

# మీ వెన్నంటే ఉండి సమస్యలు తీరుస్తా :బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి సువర్ణచందు





చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 5) ః మున్సిపల్ ఎన్నికల్లో గెలిపిస్తే మీ వెంటే ఉండి సమస్యలు పరిష్కారిస్తానని 2వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి డప్పు సువర్ణచందు అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా గురువారం వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు.వార్డు ప్రజలు ఆదరించి గెలిపిస్తే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. 2వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని, వార్డు ప్రజలు ఆశీర్వాదించి కౌన్సిలర్‌గా దీవిస్తే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, సబితాఇంద్రారెడ్డి, కార్తీక్‌రెడ్డి సహకారంతో వార్డును అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే రాష్ట్రం అభివృద్ధి సాధించిందన్నారు. వార్డు అభివృద్ధికి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటిల పేరుతో ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని, కాంగ్రెస్ ప్రభుత్వం హామీల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి గెలిపించాలని వేడుకున్నారు.

# రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి అధికారుల అత్యుత్సాహం

– హిమాయత్ సాగర్ హనుమాన్

–దేవాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న వ్యాపార సముదాయల కూల్చివేత

–అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు





గండిపేట్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05) హిమాయత్ సాగర్ గ్రామములో గురువారం ఉద్రిక్తత నెలకొంది. గ్రామంలోని హనుమాన్ దేవాలయ అభివృద్ధి కొరకు మూడు వ్యాపార సముదాయాలను  కమిటీ సభ్యులు నిర్మిస్తున్నారు. దేవాలయ అభివృద్ధి కొరకు నిర్మిస్తున్న వ్యాపార సముదాల విషయం  గ్రామంలో కొంతమందికి చెప్పకపోవడంతో. వారు దేవాలయ స్థలాల్లో అక్రమంగా వ్యాపార సముదాయ నిర్మిస్తున్నారని జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులకు ఫిర్యాదు చేశారు.  అధికారులు ఎలాంటి విచారణ చేపట్టకుండా అతిత్సాహంతో గురువారం తెల్లవారుజామున జెసిబి లతో హనుమాన్ దేవాలయం వద్ద నిర్మిస్తున్న వ్యాపార సముదాయలను కూల్చివేశారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. గ్రామస్తులు అందరు కలిసి అధికారులపై తిరగబడి ఆందోళన చేపట్టారు. ఈ విషయం స్థానిక రాజకీయ నాయకులకు తెలియడంతో తరలి వెళ్లారు. విషయం తెలుసుకున్న  బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం  ఇన్చార్జ్ పటోళ్ల కార్తీక్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలపల్లి కృష్ణారెడ్డి, అంకం శ్రీనివాస్, తలారి ప్రేమ్ కుమార్,  బిజెపి నాయకులు పిఎస్ మల్లారెడ్డి, నిరుడు శేఖర్ ముదిరాజ్, మహేష్ యాదవ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రావులకోల్ల నాగరాజ్  దేవాలయాన్ని సందర్శించి కమిటీ సభ్యులకు మద్దతుగా నిలిచారు . ఈ సందర్భంగా హిమాయత్ సాగర్ మాజీ సర్పంచ్ ఆంజనేయులు మాట్లాడుతూ.. దేవాలయం అభివృద్ధి ని ఓర్వలేక కొంతమంది గ్రామంలోని వ్యక్తులు జిహెచ్ఎంసి అధికారులకు స్థానిక ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారన్నారు. తమ గ్రామంలోని దేవాలయం అభివృద్ధి చేయడానికి దేవాలయ ప్రాంగణంలో వ్యాపార సముదాయాలను నిర్మించి వాటితో వచ్చే అద్దెల ద్వారా నిర్వహణ చేపట్టాలని సదుద్దేశంతో షట్టర్ల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. ఈ విషయం గ్రామంలోని కొంతమందికి నచ్చక వారి రాజకీయ పలుకుబడితో అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి వ్యాపార సముదాయాలను కూల్చి వేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ స్వార్థ రాజకీయాలను దేవాలయంపై చూపించడం మంచిది కాదని హితవు పలికారు. జిహెచ్ఎంసి అధికారులు కూడా ఒంటెద్దు పోకడ పోయి తమ మనోభావాలపై దెబ్బతీశారని మండిపడ్డారు. సున్నితమైన విషయాలు పై ఫిర్యాదులు వస్తే స్థానికులతో వివరాలు తీసుకోకుండా ఎలా చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు? ఎవరు అడ్డు వచ్చినా అధికారులు తమపై కేసులు పెట్టిన హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో వ్యాపార సముదాయాలను నిర్మించి దేవాలయ అభివృద్ధి చేసి తీరుతామని  ఉద్ఘాటించారు.

# హత్యకు గురైన యువ న్యాయవాది స్వప్న కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ జాగృతి పార్టీ అధ్యక్షురాలు కవిత

- న్యాయవాదిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి
- మృతురాలి కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు అండగా ఉంటానని హామీ



మొయినాబాద్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 5 ).. తెలంగాణ రాష్ట్రంలో కలకలం రేపిన్న యువ న్యాయవాది స్వప్న హత్య ఘటన తెలుసుకున్న తెలంగాణ జాగృతి పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గురువారం కేతిరెడ్డిపల్లి గ్రామంలోని స్వప్న కుటుంబ సభ్యులను కలిసి వారిని పరామర్శించారు హత్య గల కారణాలు ఆమెకుటుంబాన్ని ఆమె తల్లిని అడిగి తెలుసుకున్నారు వారి కుటుంబ సభ్యుల రోదనలు చూసి ఆమె చెల్లించి కంటతడి పెట్టింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో భవిష్యత్తు ఉన్న స్వప్న  పెళ్లి కాకుండానే తన ఆశయాన్ని నెరవేర్చేందుకు పట్టుదలతో ఎల్.ఎల్.బి పూర్తి చేసి  యువ న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్న స్వప్న కు ఎంతో భవిష్యత్తు ఉండేదన్నారు కాంగ్రెస్ పాలనలో సామాన్య ప్రజలకే కాకుండా న్యాయవాదులకు సైతం రక్షణ లేకుండా పోయిందన్నారు ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రౌడీయిజం రాష్ట్రంలో పెరిగిపోయిందన్నారు ఏది ఏమైనా హత్యకు కారణమైన వారిని చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించి కుటుంబానికి న్యాయం జరగాలని ఆమె కోరారు అంతవరకు ఆ కుటుంబానికి ఆమె అండగా ఉంటానని అన్నారు ఆమెతోపాటు గ్రామ సర్పంచ్ గొడుగు యాదయ్య కుటుంబ సభ్యులు ఉన్నారు

# స్థానిక నాయకత్వం బలోపేతం కావాలి

-టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి - కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05): కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా బలోపేతం కోసం గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని, దీనితో పాటు స్థానిక నాయకత్వం బలపడాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సరికొండ మల్లేష్ ఆధ్వర్యంలో గురువారం కందుకూరు మండలంలోని దెబ్బడగూడ, ముచ్చర్ల గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖలను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బండ పరమేష్, సిద్దాల శ్రీను తో పాటు అనుబంధ కమిటీలను ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వములో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వం పథకం చేరే విధంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. స్థానికంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతంకై నిరంతరం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు విస్లావత్ శ్రీను నాయక్, మల్లేపల్లి బాల్ రాజ్,ముచర్ల మాజీ సర్పంచ్ ఇంజమూరి రామచంద్రారెడ్డి, చిర్ర సాయిలు, మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ యుగేందర్ గౌడ్, సీనియర్ నాయకులు సిలివేరు పరమేష్, ఎగ్గిడి కృష్ణ, సయ్యద్ అజీజ్ విగ్నేశ్వర్ రెడ్డి  ఎడ్ల వెంకటేష్   నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.